

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 281 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, జనవరి, 13, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## భారత్ మెట్రో... నయా రికార్డ్..

హైదరాబాద్,జనవరి,12,తెలంగాణ పత్రిక ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌తో దేశంగా అవతరించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. అర్బన్ మొబిలిటీలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్దంగా ఉంది. భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1000 కి.మీలకు పెరిగింది. ఇంత పెద్ద నెట్‌వర్క్‌తో, చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారతదేశం అవతరించింది.ఈ క్రమంలోనే మెట్రో సేవలను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఢిల్లీ మెట్రో మెజెంటా లైన్ పొడిగింపును ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నిర్మించిన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల పొడవైన సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. కొత్తగా ప్రారంభించే 13 కి.మీ విభాగంలో,ఆరు కి.మీ భూగర్భంలో ఉంది. కారిడార్‌లోని ఆనంద్ విహార్‌లోని ప్రముఖ స్టేషన్‌ను కలిగి ఉంది. భూగర్భంలో నమో భారత్ రైళ్లు నడపడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు.వేగవంతమైన పట్టణీకరణ ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అర్బన్ మొబిలిటీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ప్రస్తుతం, భారతదేశంలోని 23 నగరాల్లో 993 కిలో మీటర్ల మెట్రో రైలు పరుగులు పెడుతోంది.



# 'సంక్రాంతి' నిలువు దోపిడీ..!?

**ప్రయాణికులను అడ్డంగా దోచుకుంటున్న బస్సులు..? - సాధారణ రోజులతో పోలిస్తే 50 శాతం అదనపు చార్జీల వసూలు..!**

**సీటుకో రేటు చొప్పున వసూలు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్..? - తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సుల్లోనూ చార్జీల బాదుడు..!?**

**హైదరాబాద్,జనవరి,12, తెలంగాణ పత్రిక :** సంక్రాంతి పండుగకు ఊరెళ్లాలనుకున్న వారు నిలువు దోపిడీకి గురవుతున్నారు. రైళ్లన్నీ ఫుల్ కావడంతో గత్యంతరం లేక ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్న వారి జేబులుఖాళీ అవుతున్నయి. మరోవైపు, బస్సులు కూడా ఫుల్ అయిపోవడంతో అదనపు సర్వీసుల పేరుతో అందిన కాడికి దండుకుంటున్నారు. సీటుకో రేటు చొప్పున వసూలు చేస్తూ ప్రయాణికులకు సంక్రాంతి సంబరం లేకుండా చేస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే ప్రత్యేక సర్వీసుల పేరిట 50 శాతం చార్జీలను అదనంగా వసూలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిసున్న వారు నిండా మునుగుతున్నారు. సాధారణ రోజుల్లో కేటగిరీని బట్టి రూ.1200 నుంచి రూ.3,500 ఉండే చార్జీలు ప్రస్తుతం రూ. 2,500 నుంచి రూ.7వేల వరకు పలుకుతున్నాయి. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే ఏసీ స్లీపర్ బస్సులో రూ.4,239 నుంచిరూ. 6,239 వరకు వసూలు చేస్తున్నారు.అదే సాధారణ రోజుల్లో ఏసీ బస్సులో సీటర్ ధర గరిష్ఠంగా రూ. 1,849 ఉండగా ప్రస్తుతం రూ. 5,649 వరకు వసూలు చేస్తున్నారు. వోల్వోలాంటి బస్సుల్లో అయితే ఇది రూ. 6,609గా ఉంది. అదే విజయవాడకు అయితే గరిష్ఠంగా రూ.3,599 వరకు తీసుకుంటున్నారు. మరోవైపు, ఆర్టీసీ బస్సుల్లోనూ అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాలకు తెలంగాణ ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వీటిలో 50 శాతం అదనపు చార్జీలను వసూలు చేస్తోంది. సాధారణ రోజుల్లో ఏసీ స్లీపర్ బస్సుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు గరిష్ఠంగా రూ. 700 ఉండగా ప్రస్తుతం రూ. 1,050 తీసుకుంటున్నారు.



# ఎవరి సలహాలైనా స్వీకరిస్తాం...

## విపక్ష నేతల అనుభవాన్ని ఉపయోగించుకుంటాం: సీఎం రేవంత్



**హైదరాబాద్,జనవరి,12, తెలంగాణ పత్రిక :** మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... విపక్ష నేతలు అయినా సరే, వారి అనుభవం అవసరం అనుకుంటే తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పలు రాష్ట్రాల్లో అధికార, విపక్షాలు అని తేడా లేకుండా అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుతున్నాయని అన్నారు.

తనకు ఎటువంటి భేషజాలు ఉండవని, ఎవరి నుంచైనా సలహాలు తీసుకుంటానని స్పష్టం చేశారు. విద్యాసాగర్ రావు వంటి వ్యక్తుల అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేలా పాటుపడుతున్నామని అన్నారు.

# కనుచూపు మేరలో.. కానరాని పరిష్కారం

**గాజాలో 15 మాసాల దాడుల్లో 46 వేల మంది పాలస్తీనియన్లు మృతి - లక్ష దాటిన క్షతగాత్రులు**



గాజా:ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో సాగిస్తున్న అమానవీయ దాడులకు ఇప్పట్లో తెర పడేలా లేదు. గాజాలో కొనసాగిస్తున్న ఈ దాడులకు ఇప్పటికే 15మాసాలు ముగిసింది. 16వ నెల్లోకిఅడుగు పెట్టినా ఇంకా ఎక్కడా ఈ దాడులకు ముగింపు అనేది కనిపించడం లేదు. ఈ దాడుల్లో ఇప్పటివరకు 46,006 మంది పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. గాయపడిన వారి సంఖ్య 1,09,378కి చేరింది. మృతి చెందిన వారిలో సగానికి పైగా మహిళలు, పిల్లలే వున్నారు. కాగా హమాస్ వద్ద ఇంకా వంద మంది వరకు బందీలు వున్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలంగా విచక్షణారహితంగా కొనసాగుతున్న దాడుల్లో గాజాలో మెజారిటీ ప్రాంతాలు భూస్థాపితమయ్యాయి. 23లక్షల మంది ప్రజల్లో దాదాపు 90 శాతం మంది నిర్వాసితులయ్యారు. వీరిలో చాలామంది పదే పదే దాడులకు గురవుతూ పలు ప్రాంతాలకు వలసలు వెళ్ళాల్సి వస్తోంది. వందలు వేల సంఖ్యలో ప్రజలు తాత్కాలిక శిబిరాల్లో తల దాచుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పైగా ఆహారం,ఇతర నిత్యావసరాలు కూడా వారికి సరిగా అందని పరిస్థితి నెలకొంది. ఇదిలావుండగా కాల్పుల విరమణకు, బంధీల విడుదలకు జరుగుతున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి రానున్నట్లు కనిపిస్తోంది. అమెరికా, కతార్, ఈజిప్ట్‌ల మధ్యవర్తిత్వంతో జరుగుతున్న చర్చలు గత ఏడాది కాలంలో అనేక కారణాలతో పదే పదే స్తంభిస్తూ వచ్చాయి. గత 24 గంటల్లో గాజాలో 70మంది పాలస్తీనియన్లు మరణించగా,104మంది గాయపడ్డారు. ఈ యుద్ధాన్ని ఇక ముగించాలంటూ 800 మంది పైగా ఇజ్రాయిలీ సైనికుల తల్లిదండ్రులు ప్రధాని నెతన్యాహును డిమాండ్ చేశారు. గాజా తమ పిల్లల సమాధిగా మారకూడదని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. కాగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కాల్పుల విరమణ, బందీల విడుదల పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు.హమాస్ చెరలో వున్న బందీ యూసుఫ్ జియాద్నె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయిల్ మిలటరీ తెలిపింది.


# ఆగని సైబర్ దాడులు



ముంబై,జనవరి 12: మోసగాళ్లు సాంకేతికతను తమకు అనుకూల ంగా మలుచుకుని ప్రజలను మోసం చేసి సొమ్ము దోచుకుంటున్నా రు. తాజాగా భారత్‌లో సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరిగిపో తుండడంతో ముంబైకి చెందిన ఓ వృద్ధురాలు రూ.1.5 కోట్లు పోగొ ట్టుకుంది. దక్షిణ ముంబైకి చెందిన 78 ఏళ్ల వృద్ధురాలు. ముంబై అత్య ంత ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ బంధువు. తనపై మనీ ఫ్రాడ్ ఫిర్యాదు అందిందని పేర్కొంటూ మోసానికి పాల్పడ్డాడు. యుఎస్ నుండి తన కుమార్తెకు ఆహారం పంపడానికి ఒక వృద్ధ మహిళ కొరియర్ సర్వీస్‌ను ఉపయో గించడంతో స్కామ్ చేశారు. వృద్ధురాలు కొరియర్ చేయడానికి ప్రయత్నించగా, మరుసటి రోజు ఆమెను సంప్రదించిన వ్యక్తి తాను కొరియర్ కంపెనీ నుండి మాట్లాడుతున్నానని చెప్పాడు.వృద్ధురాలు అక్రమంగా సరుకులు రవాణా చేస్తుందని మోసగాడు భయపెట్టాడు.

## బస్సు టికెట్ ధరకే విమాన ప్రయాణం

హైదరాబాద్,జనవరి,12,తెలంగాణ పత్రిక : సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ప్రైవేట్ ట్రావెల్స్‌లో సీట్లు దొరికినా భారీ రేట్లతో జేబులు గుల్లయ్యే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా రైళ్లు, బస్సుల్లో ప్రయాణానికి సుమారు 10నుంచి 14 గంటల సమయం పడుతుండడంతో కొందరు విమానాలవైపు దృష్టి సారిస్తున్నారు. డిమాండ్ అధికంగా ఉన్న 1-2 గంటల వ్యవధిలోనే తమ ఊళ్లకు ప్రయాణించేలా విమానయానాన్ని ఎంచుకుంటున్నారు.



## పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు మళ్లీ పెంపు

(హైదరాబాద్,జనవరి,12,తెలంగాణ పత్రిక బ్యూరో) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది మార్చిలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లింపు గడువును విద్యాశాఖ మరోమారు పొడిగించింది. రూ.1000 ఆలస్య రుసుముతో జనవరి 22వరకు రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు ఫీజు చెల్లించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇదే చివరి అవకాశమని, మరోమారు ఫీజు చెల్లింపు తుది గడువు పొడిగించడం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఫీజు చెల్లించని విద్యార్థులు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఫీజు కట్టి రిజిస్ట్రేషన్ చేసకున్న వారిని మాత్రమే పబ్లిక్‌పరీక్షలురాసేందుకు అనుమతిస్తామని, ఫీజుకట్టని వారికిపరీక్షలురాసే అవకాశం ఇవ్వబోమని పేర్కొన్నారు. కాగా టెన్త్ పబ్లిక్ పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ కూడా విడుదలైంది.పదో తరగతి పరీక్షలు గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా 80 శాతం మార్కుల కు జరగనున్నాయి. వచ్చే ఏడాది 2025-26 నుంచి మాత్రంపబ్లిక్ పరీక్షలు100మార్కులకు జరగనున్నాయి.ఈనిబంధనలోమార్చి21 నుంచి ప్రారంభం అయ్యే మార్కులు 80 శాతం మార్కులకు జరగనుండగా.. 20 శాతం మార్కులు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నుంచి కలపనున్నారు. అయితే ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాలు గ్రేడ్ విధానంలో కాకుండా మార్కుల రూపంలో వెల్లడించనున్నారు. గతంలో గ్రేడింగ్ రూపంలో ఇస్తున్న ఫలితాలను ఎత్తివేస్తూ మార్కులను ప్రకటించనున్నట్లు ఇటీవల విద్యాశాఖ జీవో జారీ చేసింది కూడా.

## ప్రాణాలు తీస్తున్న మంజా...



హైదరాబాద్,జనవరి,12,తెలంగాణ పత్రిక : చైనా మాంజా.. ఇది సాధారణ దారం కంటే గట్టిగా, పదునుగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీన్ని.. నైలాన్, సింథటిక్ దారానికి గాజు, ప్లాస్టిక్ పొడి పూసి మాంజా తయా రు చేస్తారు. గాజుముక్కలను ఇతర రసాయన విషాలను కలపడం వల్ల ఈ దారం కత్తిలాగా మారుతోంది. అదే ఇప్పుడుమనిషి పాలిట ఉరితాడుగా మారింది. 2017లోనే చైనా మాంజా ఉత్పత్తి,నిల్వ, అమ్మకాలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ నిషేధం విధించింది. ఈ దారం పర్యావరణానికి ప్రమాదమని భావించిన జాతీయ హరిత ట్రైబ్యునల్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. అయినా సంక్రాంతికి చైనా మాంజా విక్రయాలు ఇష్టారీతిన సాగుతున్నాయి.

# దేశసేవకు ఇదేనా గుర్తింపు..?

**బిఎస్ఎఫ్‌లో పాతికేళ్ల సర్వీస్ - విఆర్ఎస్ తీసుకొని 16 నెలలు గడిచినా అందని పెన్షన్..? - పిడిఎఫ్ ఫైలు డ్యామేజ్ అయిందంటూ కుంటిసాకులు**



**న్యూఢిల్లీ,జనవరి,12 :** ఆయన పేరు హవల్దార్ గౌతమ్ బుచర్. సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్)లోపాతిక సంవత్సరాల 17రోజుల పాటు పని చేశారు.2023 జూలై 31న స్వచ్ఛంద పదవీవిరమణపొందారు. విఆర్ఎస్ తీసుకున్న వారికి సాధారణంగా ఒకటి రెండు నెలల సమయంలోనే పెన్షన్ రావడం మొదలవుతుంది. అయితే ఈ మాజీ హవల్దార్‌కు నేటికీ పెన్షన్ చేతికి అందలేదు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షిణలుచేస్తున్నా ప్రయోజనం శూన్యం. బిఎస్ఎఫ్‌కు చెందిన 31వ బెటాలియన్ ఆయన పెన్షన్ కేసును సంబంధిత విభాగానికి పంపింది. అక్కడి నుండి మరో కార్యాలయానికి వెళ్లింది. వారు ఆ ఫైలును వెనక్కి తిప్పిపంపారు. అందుకు వారు చూపిన కారణం వింటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఓ) పిడిఎఫ్ రూపంలో పంపిన ఫైలు డ్యామేజీ అయిందని,అందువల్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం సాధ్యపడడం లేదని వారు తెలియజేశారు. ఇపిఎఫ్ఓకు చెందిన 'భవిష్య పోర్టల్'లో మాజీ హవల్దార్ పిడిఎఫ్ ఫైలు కన్పించడం లేదు. ఫలితంగా ఆ మాజీ సైనికుడు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తోంది. బిఎస్ఎఫ్, తపాలాశాఖ, ప్రధాన మంత్రిఇలా అన్ని విభాగాలకు, పాలకులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్నా మాజీ హవల్దార్ గౌతమ్‌కు నేటికీ ఊరట లభించలేదు. సమస్య పరిష్కారం కోసం బిఎస్ఎఫ్ 31వ బెటాలియన్ కమాండెంట్ 'భవిష్య పోర్టల్' సాంకేతిక బృందాన్ని సంప్రదించారు. అయినా ఒరిగిందేమీ లేదు. తనకు పెన్షన్ జారీచేయడంలో జరుగుతున్న జాప్యానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గౌతమ్ కోరుతున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 30న ఆయన ప్రధాని మోడీకి ఓ లేఖ రాస్తూ తన గోడు వెళ్లబోసుకున్నారు. పెన్షన్ అనేది అలవెన్సు కాదని, అది ప్రాథమిక హక్కు అని ఆయన ఆ లేఖలో తెలియజేశారు.

# కాలువల పేరుతో.. మరో హైడ్రామా

**- రైతులను మోసం చేస్తూన్న బిఆర్ఎస్ నాయకులు**

**- అప్పుడు అడ్డుకునన హరీష్ రావు అనుచరులే...పాలాభిషేకాలు చేయటం సిగ్గు చేటు**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

చిన్నకోడూరు/ సిద్దిపేట, జనవరి 11 (తెలంగాణ పత్రిక): అధికారంలో వున్న పృుడు సోయి లేకుండా ఇప్పుడు అధికారం కోల్పోయాక కాలువల పేరుతో బీఆర్ఎస్ నాయకులు హైడ్రామా చేస్తూ రైతులను మరోసారి మోసం చేస్తున్నారని ఆరోపించారు. హరీష్ రావుకు పాల అభిషేకం చేస్తూ డ్రామాలడుతూ రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ శనివారం మండిపడ్డారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు 10 యేండ్ల పరిపాలనలో ఆర్భాటాలకే పరిమితమైన టిఆర్ఎస్ నాయకులు అధికారం ఉండి నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలం కొచ్చాగుట్టపల్లి, ఎల్లయ్యపల్లి, కొత్తపల్లి, కాసారంపల్లి, అల్లీపూర్, చెలకలపల్లి గ్రామాల రైతుల భూములకు పరిహారం ఇవ్వకముందే దౌర్జన్యంగా గుంజుకున్నారన్నారు. అన్నపూర్ణ రిజర్వాయర్ నిర్మించి కాలువలు తవ్వకుండ హరీష్ రావు అనుచరులు అడ్డుకుంటూ ఉంటే అప్పుడు అధికారంలో ఉన్న మాజీ మంత్రి హరీష్ రావు తమ అనుచరుల భూములు కోల్పోవద్దని డ్రామాలడుతూ కాలువలు తవ్వడం మరిచి ఇప్పుడు అధికారం పోగానే తమ అనుచరులతో పాలాభిషేకలు చేపించుకోవటం సిగ్గుచేటన్నారు. అంతే కాకుండా మండల



కాంగ్రెస్ పార్టీ పక్షాన కాలువలు తవ్వి మండలంలోని అన్ని చెరువులకు నీరు ఇచ్చేవిధంగా ఉమ్మడి జిల్లా పెద్దలు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సిహా, ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గార్ల దృష్టికి తీసుకువెలుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపఅధ్యక్షులు సందబోయిన పర్షరాం, సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యగారిపల్లిలో వివేకానంద జయంతి

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 12: మండలంలోని అయ్యగారి పల్లి లో ప్రపంచ దార్శనికుడు వివేకానంద స్వామి జయంతి వేడుకను ఆదివారం యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.గ్రామంలోని స్వామి విగ్రహానికి కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్,యూత్ ఉపాధ్యక్షులు మలిశెట్టి మహేష్ హాజరైన వారితో కలిసి పూలమాలలు వేసి, కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.వివేకానందుని సూక్తులను, దార్శనికతను,యువతరానికి చేసిన మార్గ నిర్దేశాన్ని స్ఫురణకు తెచ్చుకున్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి శోభన్, నాయకులు మలిశెట్టి శోభన్,మెట్టు అశోక్, యూత్ ప్రతినిధులు బొల్లు సంపత్ మైదం యాకన్న,మార్కనరేష్,గ్రామ యువత మలిశెట్టి



శివరాజ్,మెట్టు వీరేందర్,మామిడి ప్రదీప్,కోరుకొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అభివృద్ధి పథకాలు అందరికీ అందేలా చూడాలి

మల్లాపూర్ జనవరి 12 2025 (తెలంగాణ పత్రిక)ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోహా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించాలనిహామల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పద్మశాలి సంఘం భవనం నిర్మాణం కోసంహా మజురైన ఎంపీ లాండ్స్ నిధులు 4లక్షలహా ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి రాబోయే పంచాయితీ స్థానిక ఎలక్షన్లలో గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అలాగే బీజేపీ నాయకులు, కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలనీ పద్మశాలి సంఘం భవనం నిర్మాణంనికి నిధులు మంజూరు చేసినదుకు గాను మల్లాపూర్ పద్మశాలి సంఘం సభ్యులు నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వడ్డేపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కెరి రాజ్ కుమార్ శక్తి కేంద్రం



ఇంచార్జి కనుక రాకేష్, మొరపు జలపతి బూత్ అధ్యక్షులు ఇల్లేందుల మనోజ్ కుమార్ ఎర్ర రాజు , పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిపురం రవీందర్ ఉపాధ్యక్షులు చిప్ప భరత్, పోతు సురేష్ చిప్ప రాజం చిప్ప లక్ష్మణ్ చింతకింద రాజు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భాజపా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుక



పాలకుర్తి జనవరి 12(తెలంగాణ పత్రిక)పాలకుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు..ఈ కార్యక్రమనికి జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్ రెడ్డి....సీనియర్ నాయకులు కమ్మ గాని శ్రీకాంత్ ముఖ్య అతిధిలు గా హాజరైనారు..ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతం చేయడం తో పాటు అమెరికా ఇంగ్లాండ్లో యోగ,వేదాంత శాస్త్రంలో తన ఉపన్యాసంల ద్వారా వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనిది హిందూమత ప్రాశస్త్యం గురించి ఉపన్యాసంలు చేశారు, విదేశాల నుండి తిరిగివచ్చి రామకృష్ణ మఠం ఏర్పాటు చేసి భారత యువత కు దిశనిర్దేశం చేశాడు 39 ఏండ్ల వయసులోనే మరణించాడు అతను చేసిన సేవలను గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు కమ్మగాని నగేష్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్,జిల్లా బీజేవైఎం కార్యదర్శి రానా ప్రతాప్, బూత్ అధ్యక్షులు బాధవత్ భాస్కర్, కన్నె సోమసత్తి, రాజు నాయకులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికే ఆదర్శం

**-18 సంవత్సరాల నుండి రక్తదానంలో సేవలు చేయడం అభినందనీయం.**

**-కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ 18 వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందని 17 సంవత్సరాల నుండి 25 యూనిట్ల రక్తాన్ని,తలసేమియా చిన్నారుల కోసం 4500 ల యూనిట్ల రక్తాన్ని,కరోనా వ్యాధి సమయంలో 100 యూనిట్ల ప్లాస్మాను,250 కి పైగా రక్తదాన శిబిరాలను,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డికి రక్తదాతలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త కొరత లేని సమాజాన్ని తయారు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికి ఆదర్శమని ఇంతమంది రక్తదాతలు ఉండడం కామారెడ్డికే గర్వకారణం అని అన్నారు. అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు పాత్రికేయ మిత్రులకు పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్




వివేకానంద,సిఎంఎస్ గ్రూప్ ఆఫ్ ఫ్రైమ్స్ చైర్మన్ చిలువేరి మారుతి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయమని,రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని అన్నారు భవిష్యత్తులో రక్తదాన శిబిరాలను నిర్వహణకు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డి, శ్లోక పాఠశాల కరస్పాండెంట్ జాలిగామ శ్రీకాంత్,కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ వేదప్రకాష్,గంప ప్రసాద్ జమీల్ హైమద్,ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణ,సాయి,అంజల్ రెడ్డి,సుధాకర్,నరేందర్ గౌడ్, రోశయ్య లు పాల్గొనడం జరిగింది.

# గంభీరావుపేట లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 12:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానందను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని జీవితంలో పైకి రావాలని మంచి నడవడికతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని యువకులు స్వామి వివేకానంద స్ఫూర్తిని కొనసాగిస్తూ యువకులు గ్రామ అభివృద్ధిలో ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మా అనాధ వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు తెలుగు వెలుగు నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సాగౌడ్ బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీది ప్రసాద్ రెడ్డి మాజీ ఎంపీటీసీ నేవూరి కోటయ్య గారి రాజేందర్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు పిట్ల బాబు బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీపురం



రాజుగౌడ్ గుర్రం నాగరాజ్ గౌడ్ డాక్టర్ సత్యనారాయణ సాయబు గారి దేవదాస్ గౌడ్ కలకుంట్ల కిషన్ రావు గొల్లపల్లి నాగరాజు గౌడ్ మెట్టు శ్రీనివాస్ బాలకిషన్ గౌడ్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# యువత స్వామి వివేకనంద మార్గంలో నడవాలి

**పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్**

**-:ఫసల్ వాది గ్రామంలో వివేకానంద జయంతి వేడుకలు.**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 12 సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలో వివేకానంద జయంతి వేడుకలను పట్నం మాణిక్యం. అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వామి వివేకానంద అతి చిన్న వయసులో భారతీయ ఆధ్యాత్మిక విలువలు యువత చైతన్య స్ఫూర్తిని ప్రపంచంలోని అనేక దేశాల ముందు తన ప్రసంగాల ద్వారా భారతీయ ఆధ్యాత్మిక విలువలు యువత చైతన్యం కర్తవ్యా దీక్షలను ప్రచారం చేసిన మహనీయుడు అని స్వామి వివేకానంద దేశవ్యాప్తంగా తిరిగి పేదరికం అజ్ఞానం రూపుమాపేందుకు తన మీద పరిష్కార మార్గాలు చూపిన గొప్ప స్ఫూర్తి ప్రదాత అన్నారు యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తమ చుట్టూ ఉన్న సామాజిక సమస్యల పట్ల స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా. గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ధర్మ పరిరక్షణకు పాటుపడుదాం...

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావ్ పటేల్**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 12 (తెలంగాణ పత్రిక): ధర్మ పరిరక్షణకు యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్ రావు పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం లోకేశ్వరం మండలంలోని హద్గాం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి తల్లి రాజమాత జిజాబాయి జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క స్ఫూర్తితో మనమందరం ధర్మరక్షణకు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. హైందవ ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం మనందరికీ చిరస్మరణీయమని తెలిపారు. తురుష్కుల దండయాత్రల నుండి భారత భూభాగాన్ని కాపాడిన మహనీయున్ని మనమందరం గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఉచిత విద్యుత్తును తక్షణమే అమలు చేయాలి

**బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమే**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్తు అం దిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో 3%ల నుండి 5 లకు మారుస్తామంటూ సెస్ అధికారులు రైతుల నుంచి 2460 రూపాయల రుసుమును వసూలు చేయడం రైతులను దోపిడి చేయడమే అవుతుందని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే సిరిసిల్ల సెస్ కు ప్రభుత్వ ఉత్తర్వులు వర్తించవా? ప్రతి సంవత్సరము డిసెంబర్ మే నెలలో విద్యుత్తు బిల్లులు రైతుల నుంచి ఎందుకు వసూలు చేస్తున్నారు? జిల్లాలో ఉచిత విద్యుత్తును ఎందుకు అమలుపరచడం లేదు? సెస్ అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి 3 నుండి 5మార్చడానికి రైతుల అభిప్రాయాలు తీసుకున్నారా? మీ సొంత నిర్ణయాలను రైతులపై రుద్ది రైతులపై ఆర్థిక భారాన్ని మోపడం సరైనది కాదు రైతులు కొత్త సాంక్షన్ కోసం అప్లయ్ చేసుకుంటే ఒక్కో ట్రాన్స్ఫారానికి కెపాసిటీకి మించి భారాన్ని మోపుతూ సెస్ ను భారీ నష్టాలకు సెస్ అధికారులు గురి చేస్తున్నా రు రైతులకు ఉచిత విద్యుత్తు ను తక్షణమే అమలు చేయాలని లేని యెడల రైతుల పక్షాన బిజెపి కిసాన్ మోర్చా మండల ఆధ్వర్యంలో రైతులతో సెస్ కార్యాలయాన్ని ముట్టడి చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎల్లెందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు విగ్నేష్ గౌడ్ అరవింద్ బట్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# సూర్యపేట జిల్లా బిజెపి అధ్యక్ష పదవి ఈసారి బీసీలకే వరించేనా!

సూర్యాపేట జనవరి 12 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా నుండి బీజేపీ పార్టీ రెండు పర్యాయాలు జిల్లా అధ్యక్ష పదవి బొబ్బ భాగ్యరెడ్డి చెసినారు, ఇప్పుడు జిల్లా అధ్యక్ష పదవి బీసీ లకు కేటాయించలాని బీసీ సంఘం నాయకులు బీసీ సంఘం వర్గ ప్రజలు కోరుకుంటున్నారు. బీసీ వర్గంలో ప్రముఖముగా వినిపిస్తున్న పేరు గీత సెల్ రాష్ట్ర కన్వీనర్ బూర మల్సూర్ గౌడ్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. బీసీ సామాజిక వర్గం నుండి ఎన్నో సేవ కార్యక్రమాలు అందించి జిల్లా ప్రజలను ముందుండి నడిపిస్తున్న నాయకుడు కు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు.రెడ్డి సామజిక వర్గానికి రెండు పర్యాయలు ఇచ్చారు. ఈసారి బీసీ సామాజిక ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న వర్గాల కు కేటాయించి బీసీ ముఖ్యమంత్రి చేస్తామన్నా రాష్ట్ర నాయకత్వం మొదటగా జిల్లా అధ్యక్షులు ను నియమించి హామీతో నిలబడాలని బీసీ వర్గాలు కోరుతున్నాయి.అదేవిదంగా వివిధ సామజిక వర్గాలు మాకు ఇవ్వాలని కోరుకుంటూన్నాయి. వారిలో,బిజెపి రాష్ట్ర నాయకులు కడియం రామచంద్రయ్య ఎస్సీ , ఎస్టీలకు కేటాయించలని , జిల్లా నాయకులు భాగ్యరెడ్డి, తుక్కని మన్మదు రెడ్డి ఓసి లకు కేటాయించాలని బిజేపీ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు, వీరితో పాటు పలువురు బిజేపీ పార్టీ నాయకులు గజ్జల వెంకటరెడ్డి, బొలిషెట్టి కృష్ణయ్య, చల్లమల్ల నరసిమ్మ,బూర శకుంతల, మల్లెపాక సాయిబాబా, చంద్రారెడ్డి, అక్కిరాజు యశ్వంత్ తథితరులు అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ముందుకు నడిపించాలంటే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులను నియమించవలసిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉంది. బీజేపీ రాష్ట్ర పార్టీ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్న జిల్లా అధ్యక్ష పదవి బీసీనా,ఎస్సీనా ,ఓసి నా,వేచి చూడాల్సిన అవసరం ఉంది



# సంపాదకీయం

## సెల్‌ఫోన్‌లో బందీ అవుతున్న బాల్యం

అనంతపురంలో నాలుగు సంవత్సరాల పిల్లవాడు సరిగా మాట్లాడలేక పోవడం, వింతగా ప్రవర్తిస్తుండడంతో తల్లిదండ్రులు ఆ పిల్లాడిని డాక్టరు దగ్గరకు తీసుకెళ్లారు. మీ వాడు ఎన్ని గంటలు సెల్ ఫోన్ చూస్తాడని డాక్టర్ అడగడంతో వారు బిక్కమొహం వేశారు. ఆ చిన్నారి సగటున రోజుకు కనీసం మూడున్నర గంటలు సెల్ చూస్తున్నా డని డాక్టర్ నిర్ధారించుకున్నాడు. ఎందుకు చూస్తున్నాడు? ఆ తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగులు. తమ పనికి అడ్డు రాకుండా, గోల చేయకుం డా వుండాలంటే సెల్ ఇవ్వడంతో ప్రారంభించి, చివరకు సెల్ లేకుంటే వుండలేని స్థితికి చేర్చారు. దీనివల్ల మాటలు, పరిసరాల పరిశీలన, తిండి, విశ్రాంతి అన్నింటికీ దూరమయ్యాడు. ఇది ఆ ఒక్క పిల్లాడి సమస్య కాదు. దేశంలో కోట్లమంది పిల్లల సమస్య. తల్లిదండ్రులను తీవ్రంగా ఆందోళన పరుస్తున్న ఆధునిక సమస్య. చిన్నపిల్లల్లో సెల్‌ఫోన్ వాడకంపై 'లోకల్ సర్కిల్' అనే సంస్థ గత సంవత్సరం దేశవ్యాప్తంగా 296 జిల్లాల్లోని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న 46 వేల మంది తల్లిదండ్రులను సర్వే చేసింది. తమ పిల్లలు ఫోన్‌లో గేమ్స్ ఆడటం, ఓటిటి సినిమాలు చూడటం లాంటి వాటితో ఎక్కువ సమయం గడుపుతున్నారని తెలిపింది. దేశంలో 47 శాతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు స్మార్ట్‌ఫోన్ వ్యసనం ఉందని, పాఠశాలకు వస్తున్న పిల్లల్లో 67 శాతం మంది పిల్లలు పరధ్యాన్యంగా వుంటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఆరు నెలల నుండి నాలుగు సంవత్సరాల లోపు వయసు చిన్నారుల్లో 73.34 శాతం మంది సెల్‌ఫోన్ చూస్తున్నారు. ఇందులో 19 శాతం మంది పిల్లలు మూడున్నర గంటల కంటే ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌తో గడుపుతున్నారట! సెల్ ఫోన్ వాడకం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న తల్లిదండ్రుల్లో 89 శాతం మంది తమ పిల్లలకు సెల్ అలవాటు చేసింది తామేనని బాధపడుతున్నారు. అమెరికాలోని 'శాండియాగో స్టేట్ యూనివర్శిటీ' సైకాలజీ ప్రొఫెసర్ జీన్‌త్వెంగె 8 నుండి 13 సంవత్సరాల లోపు పిల్లల్లో సెల్‌ఫోన్ వాడకంపై చేసిన అధ్యయన నివేదిక విస్తుపోయే నిజాలను బయటపెట్టింది. మొబైల్ వాడుతున్న యుక్తవయసు పిల్లలు ఒంటరితనంతో బాధపడుతున్నారని, తమను తాము గాయపరచుకోవడం, దూకుడుగా, అసహనంగా, వికృతంగా ప్రవర్తించడం, ఆత్మహత్యలు చేసుకోవడం 2020–23 మధ్య పెద్ద సంఖ్యలో పెరిగిందని ప్రకటించింది. 'అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చ్' అధ్యయనం ప్రకారం మన దేశంలోని కాలేజీ విద్యార్థుల్లో రోజుకు 2,617 సార్లు తమ సెల్‌ఫోన్లను క్లిక్ చేస్తున్నారని తెలిపింది. ఒకసారి సెల్‌ఫోన్, ఇంటర్నెట్ వాడడం మొదలెట్టిన వారిలో 85 శాతం మంది వాటి వాడకాన్ని మానేయడం కష్టమని తెలిపారు. 33 శాతం మంది యువత భౌతికంగా స్నేహితులను కలవడం కంటే సెల్ ద్వారా మాట్లాడు కుంటున్నారు. సెల్ వాడుతున్న వారిలో 67 శాతం మంది ఆలస్యంగా నిద్ర పోవడం లేదా నిద్ర లేమితో బాధపడుతున్నారు. దేశంలో 19 సంవత్సరాల లోపు వారిలో అశ్లీల వీడియోలు చూసే వారి సంఖ్య వేగంగా పెరిగిపోతున్నది. దీనివల్ల బాలనేరాలు పెరుగుతున్నాయి. దేశంలో దశాబ్దన్నర కాలంలో పెద్ద సంఖ్యలో విజృంభించిన అతి పెద్ద వ్యాపారం మొబైల్ సర్వీసే. 2015లో భారతదేశ జిడిపిలో టెలికాం రంగం వాటా 6.5 శాతం వుండగా, 2023 నాటికి 14. 5 లక్షల కోట్ల వ్యాపారంగా మారింది. ఇందులో ప్రభుత్వ బి.ఎస్.ఎన్. ఎల్ నష్టాల్లో కూరుకుపోతుంటే ప్రైవేట్ కంపెనీలు కోట్లకు పడగలెత్తాయి. రిలయన్స్ జియో కంపెనీ 2018–19లో రూ.48,660 కోట్ల వ్యాపారం చేస్తే 2019–20లో రూ.68,462 కోట్లకు, ఇదే కాలంలో ఎయిర్‌టెల్ రూ.80,780 కోట్ల నుండి రూ.87,539 కోట్లకు, 'వి' కంపెనీ 37,823 కోట్ల నుండి 45,996 కోట్లకు వ్యాపారాన్ని విస్తరించుకు న్నాయి. రిలయన్స్ జియో 40 శాతం, 'వి' 21 శాతంగా పెరిగితే, అనేక కష్టాలను, ఆటంకాలను ఎదుర్కొని టెలి కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసిన బి.ఎస్.ఎన్.ఎల్ మాత్రం రూ.19,308 కోట్ల నుండి రూ.18,906 కోట్లకు దిగజారింది. నష్టాలు వస్తున్నాయనే సాకుతో 2019లో బి.ఎస్.ఎన్.ఎల్, మహానగర్ టెలికాం నిగమ్ లిమిటెడ్‌కు చెందిన 93 వేల మంది ఉద్యోగులను 'స్వచ్ఛంద' పదవీ విరమణ పేరుతో ఇంటికి పంపారు. ఇది చాలదని ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 19 వేల మంది ఉద్యోగులను బలవంతాన బయటకు పంపాలని కేంద్రం నిర్ణయించింది. అంపశయ్యపై వున్న భీష్ముని లాగా బి.ఎస్.ఎన్.ఎల్ పరిస్థితి వుంటే అమృతం తాగిన సురుల వలే ప్రైవేట్ కంపెనీలు వెలుగుతున్నాయి. సెల్‌ఫోన్ వినియోగం చిన్నారుల జీవితాలను నాశనం చేస్తోంది. పొరపాటున పెద్దలు 'చందమామ రావే' అంటే సెల్ ఇవ్వవే అని పిల్లలు అంటున్నారు. అమ్మమ్మ, నానమ్మ కథలు వినేవారిని వెతుక్కోవలసి వస్తున్నది. ముక్కుపచ్చలారని పిల్లలు సెల్ ఇవ్వకపోతే తిండి తినే పరిస్థితి లేని దౌర్భాగ్యం అలుముకుంది. సెల్ చేతిలో వుంటే ఏం తింటున్నారో, ఎంత తింటున్నారో కూడా తెలుసుకోలేని నిస్సహాయ స్థితిలో బాల్యం బందీ అయిపోయింది. అభం, శుభం తెలియని వయసులో ప్రేమలు, వ్యసనాలు పెరిగిపోవడానికి సెల్‌లు కారణమం అవుతున్నాయి. చిన్న వయసులో కంటి చూపు, వెన్నెముక, మెడనొప్పులు పెరిగిపోతున్నాయి. భావితరాలకు వస్తున్న సెల్ ప్రమాదాన్ని ప్రపంచంలో చాలా దేశాలు గుర్తించాయి. నివారణా చర్యలు తీసుకుంటున్నాయి. మన దేశంలోకి సెల్ ఫోన్ రావడానికి కారణమైన ఆస్ట్రేలియా 2020 నుండి అన్ని పాఠశాలల్లో సెల్ ఫోన్‌ను నిషేధించింది. 18 సంవత్సరాల లోపు వున్న పిల్లలు సెల్ వాడాలంటే తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరని ఇటీవల ఆ దేశ పార్లమెంట్ చట్టం చేసింది. జులై 2024 నుండి ప్రాథమిక, సెకండరీ విద్యార్థులు సెల్ వాడడాన్ని బెల్జియం నిషేధించింది. కెనడా 2024 నుండి పాఠశాలలతో పాటు, జూనియర్ కాలేజీలలో సెల్‌ఫోన్ల అనుమతి రద్దు చేసింది. చైనా 2021 నుండి పిల్లలు సెల్ వాడాలంటే తల్లిదండ్రులు సమ్మతి పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించాల్సిందేనని చట్టం చేసింది. ఫిన్లాండ్, ఫ్రాన్స్, గ్రీస్, బ్రిటన్, అమెరికా, ఇటలీ, డెన్మార్క్ ఇలా 19 దేశాలు చిన్న పిల్లలు సెల్‌ఫోన్ వాడకాన్ని నిషేధించాయి.కానీ స్వయం ప్రకటిత మన విశ్వగురువుకు మాత్రం సెల్ ప్రమాదం నుండి పిల్లల జీవితాలను కాపాడడానికి తీరిక లేదు. పైగా ఆ సెల్ నెట్‌వర్కులనే మతోన్మాద భావజాల వ్యాప్తికి, మూఢనమ్మకాల విస్తృతికి, ప్రత్యర్థుల వ్యక్తిత్వాన్ని దెబ్బ తీయడానికి వినియోగిస్తున్నారు. పిల్లల ఆరోగ్యం, విజ్ఞాన వికాసం, బంగారు భవిష్యత్తును కాపాడుకునేందుకు అనేకమంది తెలుగు నేలపై బాలోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ 'మీదే మీదే సమస్తం' అంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తుస్తున్నారు. సెల్‌ఫోన్ల నుండి పిల్లలను విముక్తి కల్గించాల్సిందిగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే, ఇలాంటి బాలోత్సవాలను ప్రోత్సహించడం మనందరి కర్తవ్యం.

## యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్ళాలి

### -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



మంచాల జనవరి 12 (తెలంగాణ పత్రిక): -ప్రతి ఒక్కరూ వివేకానందుని అడుగుజాడల్లో నడిచి దేశ ఔన్నత్యాన్ని పెంచాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆరుట్ల గ్రామంలోని వివేకానందుని విగ్రహం వద్ద శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 162 వ స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొని,విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత యువతలో చైతన్యాన్ని రగిల్చి,భారతదేశం గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు వివేకానందుడని,ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ప్రతిరంగంలో ముందుండాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాషయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం,నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్,వెదిరే రమణారెడ్డి,మార లక్ష్మణ్,కంబాలపల్లి బుగ్గరాములు,ఆమంచ కృష్ణ,నూకం శేఖర్,ఆర్ల మల్లేష్,సత్యం చారి,ఆర్ల యాదయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ,బుస్సు వంశీ,కోరే జగదీశ్,తవిటి ఆకాష్,శివాజీ యువజన సంఘం అధ్యక్షులు తవిటి నర్సింహా,నూతనగంటి శేఖర్,ఎన్నిదుల జగదీశ్,అంతటి కృష్ణ,పొలమోని నాగేష్,కొత్తపల్లి శేఖర్,కొత్తపల్లి హరీష్,మద్దెల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



భీమారం జనవరి12(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రం లో స్వామి వివేకానంద 163వ జయంతిని ఎల్ఐసి అడ్వైజర్ రేషవేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా రేషవేణి శ్రీనివాస్ మాట్లాడు తూ ప్రతి ఒక్కరు ఆయన్ను ఆదర్శనంగా తీసుకొని జీవితంలో పైకి రావాలని మంచి నడవడిక తో అనుకున్న లక్ష్యలను చేరుకోవాలని అదేవిధంగా ఈ యూత్ దినోత్సవం స్ఫూర్తి తీసుకొని యువకులు గ్రామ అభివృద్ధి లో ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మెండే మల్లేష్,కంకణాల మధుసూదన్ , వడ్లకొండ మల్లేష్ , కొక్కుల నరేష్ , కొమ్ము సురేందర్ , కేశవేణి సతీష్ , తైదల రాజన్న , ఆవిడపు సురేష్ , మల్లేష్ కుమారస్వామి , సంతోష్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత తోనే ముదిరాజులకు రాజ్యాధికారం

### రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ముదిరాజులు సత్తా చాటాలి

### గజసింగవరం లో ముదిరాజుల చైతన్య సభ

### ముఖ్య అతిథి ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 12 :ఐక్యతతోనే ముదిరాజులకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు అన్నారు ఆదివారం రోజున గజసింగవరం గ్రామంలో ముదిరాజ్ చైతన్య సభ నిర్వహించారు ఈ సమావేశానికి గజసింగవరం ముదిరాజ్ సంఘ అధ్యక్షులు రాయలింగు వెంకటి బోయిని నరసయ్య జజ్జరి శంకర్ లు సంయుక్తంగా అధ్యక్ష వహించగా మండల అధ్యక్షుడు చాత్రబోయిన లక్ష్మణ్ సమన్వయ పరిచారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో ముదిరాజులు ఐక్యతగా ఉండి వార్డు మెంబర్ నుండి మొదలు జడ్పిటిసి వరకు సత్తా చాటాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం డిక్లరేషన్ లో ఇచ్చిన ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏ మార్చుతామని ఇచ్చిన మాటను అమలు చేయాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు ముదిరాజ్ సంఘం జిల్లా ఎన్నికలలో గంభీరావుపేట మండలం ఏకతాటిపై కచ్చి అనుకున్న వ్యక్తిని జిల్లా అధ్యక్షులు గా గెలిపించుకున్నారని అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా శివంది దేవేందర్ ను జిల్లా కార్యదర్శి పెరిమెల్లి రమేష్ లను ఎన్నుకోవడం హర్షనీయమన్నారు ఇద్దరూ జిల్లా పదవులకు ఎన్నుకోవడం పట్ల వారికి పర్శ హన్మాండ్లు శుభాకాంక్షలు తెలిపారు గజసింగవరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా ఉపాధ్యక్షుడు కార్యదర్శిలను శాలువాలు పూలదండ లతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు నాయకులు రాజలింగ%శీ% వెంకటయ్య బోయిని నర్సయ్య జజ్జరి శంకర్ క్యాషియర్ తోకల దేవదాసు ఉపాధ్యక్షులు ఆనందం నాయకులు అరిగె రమేష్ నారాయణ జజ్జరి రమేష్ శంకర్ మహేష్ కొమురయ్య దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## భీమారం పోలీసుల ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం



భీమారం జనవరి 12(తెలంగాణ పత్రిక ):భీమారం మండలం నర్సింగాపూర్ లోని గోత్రాల గూడెం లో పోలీస్ ఉన్నతధికారుల ఆదేశాల మేరకు భీమారం ఎస్ ఐ కే శ్వేత పల్లె నిద్ర కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయలో పడొద్దని ఏదైనా సమస్య ఉంటే 1930నెంబర్ ని కాల్ చేయాలనీ గంజాయి, డ్రాక్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అదేవిదంగా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతమైన జీవితం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ మల్లన్న, హెూమ్ గార్డ్ లాస్మన్న మరియు పెద్ద ఎత్తు న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఖానాపురం జెడ్పిహెచ్ఎస్ 1979-80 బ్యాచ్



నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఖానాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం 12/01/2025 ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 1979–80 విద్యా సంవత్సరం సంబంధిత పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నీటి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువర్యులను కొనియాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 46 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా ప్రతినిత్యం ఈ స్నేహం పూర్వ సమ్మేళనం పతినిత్యం ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా మారింది. చిన్నతనంలో ఆడి పాడిన క్షణాలను గుర్తుకు తెచ్చుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పదవ తరగతి 1979–80 విద్యా సంవత్సరం పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని ఆనందంగా గడిపారు. విద్యను నేర్పించిన గురువులను తొలుత ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 46 ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హెూదాను మరచి రారా పోరా అంటూ పగలంతా ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అందరూ కలిసి నిర్ణయించుకున్నారు.

## ఇనుగుర్తి లో భవన కార్మికుల సమావేశం..

### మ్యారేజ్ గిఫ్ట్ రూ.50,000కు పెంచాలి.. సిఐటియు-జయరాజ్




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 12: భవన నిర్మాణ కార్మిక కుటుంబాల మ్యారేజ్ గిఫ్ట్ రూ.50 వేలకు పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి జల్ల జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం ఇనుగుర్తి లో ఆ సంఘం సమావేశం దుంపల రాజయ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న మ్యారేజ్ గిఫ్ట్,మేటర్నరీ, డెత్ క్లెమ్‌లు చెల్లించాలన్నారు. అర్హులకు లేబర్ కార్డులు,60 సం.లు దాటిన వారికి సంక్షేమ బోర్డు మంచి పింఛన్, ప్రమాద బాధితులకు రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ అధ్యక్షులు ఆవుల వెంకన్న, ఉప్పలయ్య,జెన్నయ్య,హరీష్,అమీర్,బిక్షపతి,మురళి, రమేష్,ఎల్లయ్య పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

### క్రికెట్ క్రీడాకారులకు డ్రెస్ మెటీరియల్ అందజేత-సాతునూరి వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 12: మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రముఖ రైస్ మిల్లర్,చిల్లాపురం గ్రామ రామాలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాతునూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు డ్రెస్ కోడ్ ను అందజేసి చేయూతనందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని, చిల్లాపురం కు చెందిన వివిధ క్రీడల క్రీడాకారులను అండగా ఉంటానన్నారు యువత క్రీడల్లో అన్ని రంగాల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలలో రాణించాలని కోరారు. గ్రామస్తులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు మల్లికంటి అనూష రేణు బాబు కంచనపల్లి రమణశ్రీనివాస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జాజుల నాగయ్య కాంగ్రెస్ నాయకులు మల్లికంటి అంజయ్య బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ రాయవరపు రాంబాబు మోత్కూరి సైదాచారి అనుముల సతీష్ మరియు గ్రామస్తులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి బుర్రి శ్రీనివాస్ రెడ్డి మోదాల చిన్న వెంకన్న మాలోతు రవి మల్లికంటి సైదయ్య క్రీడాకారులు పాల్గొన్నారు.

## రెబ్బనపల్లి గ్రామంలో వివేకానంద జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక జనవరి 12 దండేపల్లి :దండేపల్లి మండలం రెబ్బనపెల్లి గ్రామంలో వివేకానంద జయంతి వేడుకలను బిజెపి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం గ్రామంలో ఇటివల చనిపోయిన ఐదు కుటుంబాలను పరామర్శించి,కుటుం బానికి 50 కిలోల బియ్యం అందజేశారు.మాజీ ఎంపీపీ మోటపలుకుల గురువయ్య,నంబాల తాజామాజీ ఎంపీటీసి. బత్తుల మౌనిక. శేఖర్,మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, నాయకులు బొడకుంటి వెంకటేష్, సత్తయ్య ముత్తె అనిల్ బత్తుల కిరణ్ ముత్తె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి

నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట మండలం ఇటుకాల పల్లి గ్రామానికి చెందిన ఎండి ఆయుబ్ పాష కుమారుడు దావూద్ వివాహం నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఎండి. అబ్బి ఖాన్ (బాబా )కూతురుతో సిటిజెన్ క్లబ్ లో జరిగింది. ఈ వివాహనికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ మెంబెర్ పెండెం రామానంద్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్ణాటి పార్వతమ్మ,కౌన్సిలర్ లు ములుకల సాంబయ్య, ఓర్సు మంజుల, తుమ్మలపల్లి సందీప్,గండి గిరి గౌడ్,గాజుల రమేష్,మోటం రవి,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి



మల్లాపూర్: జనవరి 12 2025 (తెలంగాణ పత్రిక):స్వామి వివేకానంద 162 జయంతిని పురస్కరించుకుని మోగిలిపేట్ గ్రామంలో యంగ్ టైగర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి జరపడం జరిగింది. కార్యక్రమంలో యూత్ సభ్యులు గంగుల లవకుమార్, ముత్యాల ప్రవీణ్, వంగ హరీష్ తో పాటుగా గ్రామ నాయకులు గోల్కొండ పవన్, బొల్లి నర్సయ్య , మామిడల భారత్ , దరిపెల్లి సహాదేవ్ దేవ రవి మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోల్కొండ పవన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద మాటలు యువతకు స్ఫూర్తి అని వివరించారు..

## గంభీరావుపేటకు పాల సేకరణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో ద్వితీయ స్థానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 12:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పాల కేంద్రంకు సంక్రాంతి ఉత్సవాలో నిర్వహించే బహుమతులలో భాగంగా కరీంనగర్ డైరీలో ఒక సంవత్సరం కాలంలో అత్యధిక పాల సేకరణ 4 లక్షల 96 వేల444 లీ టర్ల పాలు సేకరణ చేసినందుకు గాను గంభీరావుపేటకు ఉమ్మడి కరీంనగర్ డైరీ జిల్లా స్థానంలో ద్వితీయ బహుమతి లభించింది అట్టి బహుమతిని ఆదివారం రోజున ఉమ్మడి కరీంనగర్ పాల డైరీ చైర్మన్ చేతుల మీదుగా గంభీరావుపేట అధ్యక్షులు నేవూరి కోటయ్య గారి రాజేందర్ రెడ్డి అందుకున్నారు ఈ బహుమతి రావడం పట్ల గంభీరావుపేట రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## ప్రమాదంలో గాయపడిన పత్రిక విలేఖరునికి పరామర్శ

**విలేఖరి ని పరామర్శిస్తున్న ఎంజేఫ్ నాయకులు**



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 12: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కేంద్రంలో ప్రమాద వశాత్తు కొన్ని రోజులు క్రితం బైక్ ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుడు మన తెలంగాణ పత్రిక విలేఖరి ఒగ్గు విశాఖ ని, ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు ఆదివా రం అతని స్వగ్రామం సర్వారం వెళ్ళి పరామర్శించారు..ఈ సందర్భంగా జరిగిన ప్రమాద ఘటనను అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు..కార్యక్రమంలో ఎంజేఫ్ హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, ఎంజేఫ్ కమిటీ సభ్యులు మహేష్, రాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## బ్రాహ్మణ సమాఖ్య జిల్లా ప్ర.కార్యదర్శిగా కృష్ణమాచార్యులు.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 12: బ్రాహ్మణ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రం ఇనుగుర్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు తిరుణగిరి కృష్ణమాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర స్థాయి సమావేశం జిల్లా కేంద్రం మానుకోట పిఎస్సార్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగింది.సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ శర్మ సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రనాయక్,జగన్మోహన్ శర్మ చేతుల మీదుగా కృష్ణమాచార్యులు నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కృష్ణాచార్యులు మాట్లాడుతూ.. బ్రాహ్మణ సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు.



# కురుమ కుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**- భవన నిర్మాణానికి రూ 20 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే దొంతి హామీ.**

నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో కురుమ కులసంఘం భవన నిర్మాణానికి రూ 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. నర్సంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఆదివారం డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం భాద్యులు తమకు నియోజకవర్గ స్థాయి లో కుల సంఘం భవనం లేదని, భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరడంతో స్పందించి న ఎమ్మెల్యే మీరు ఐక్యమై స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటే రూ 20 లక్షల తో భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, బీరప్ప కురుమ కుల సంఘం డివిజన్ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి, కార్యదర్శి కంకల రాజు కుమార్, కోశాధికారి అల్లి రవి, డివిజన్ భాద్యులు కోరె సుధాకర్, కంచు రాజు, కంచు రవి, కొమ్మ కిరణ్, అమ్మ కిరణ్, చీర వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులతో పాటు మహిళా నాయకురాల్లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసాల ద్వారా ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఖ్యాతి వివేకానంద కు ఉందని కొనియాడారు. తండ్రి విశ్వనాథ్ దత్త తల్లి భువనేశ్వరి దేవి ల సంతానమే స్వామి వివేకానంద అని అసలు పేరు నరేంద్రనాథ్ దత్త అని అతను జనవరి 12. 1963 లో కలకత్తాలో జన్మించారని అన్నారు. వివిధ దేశాలలో భారత దేశ చరిత్ర గురించి ఎన్నో ఉపన్యాసాలు ఇవ్వడం జరిగిందని భారతదేశ భారతదేశం ప్రాచీన ఉన్నత్యాన్ని మళ్ళీ పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద ఒకరిని పేర్కొన్నారు. వివిధ దేశాలకు చెందిన వారు ఆయన ఉపదేశాలతో ఎంతో మంది అతనికి శిష్యులు కావడం జరిగిందని తెలిపారు. నువ్వు ఏమనుకుంటున్నావో అలాగే ఉ ంటావు కానీ మిమ్మల్ని మీరు బలహీనంగా భావిస్తే మీరు బలహీనంగానే ఉంటారు మీరు బలంగా భావిస్తే మీరు బలంగానే ఉంటారు అనే గొప్ప సందేశాన్ని సమాజానికి ఇచ్చారని స్వామి వివేకానంద చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని




పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. స్వామి వివేకానంద లేవండి మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి అన్న ప్రేరణత్మక పిలుపు నేటికీ యువతకు పూర్తిదాయకమని అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ వరంగల్ జిల్లా మరియ నర్సంపేట నియోజకవర్గ యువతి యువకులందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గాదెగోని బిక్షపతి గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షురాలు బండి విజయ, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి లతో పాటు చెన్నారావుపేట మండల హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నట శ్రీ కళా ప్రపూర్ణ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు తెలుగు కీర్తి ప్రతిభ పురస్కారం 2025

మఠంపల్లి, జనవరి12,(తెలంగాణ పత్రిక):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన శ్రీ శ్రీ కళావేదిక ఫౌండర్ చైర్మన్ కవి రచయిత కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సంస్కృతిక సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నది అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రంగస్థలం నటులు డాక్టర్ గుంటి పిచ్చయ్య తెలుగు కీర్తి ప్రతిభా పురస్కారం 2025 కు ఎంపికైనారు. అదేవిధంగా మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి కళాబ్రహ్మ కళా రత్న జాతీయ పురస్కారం 2024 (గ్లోబల్ స్టార్) ను ప్రధానం చేశారు డాక్టర్ గుంటి పిచ్చయ్య రెండు తెలుగు రాష్ట్రాలలో పలు సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందారు. గొప్ప కళాపోషకులుగా కీర్తి ప్రతిష్టలు పొందారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హెూప్ స్వచ్ఛంద సేవాసమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు



ప్రధాన కార్యదర్శి దైద వెంకన్న,అనిత ,కవి రచయిత సామాజిక కార్యకర్త హమీద్ ఖాన్ ,సింగర్ దుర్గ మల్లేష్ , లక్ష్మి,నీరుడు విజయ్ సామాజిక సాహిత్య కళాపోషకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఐద్వా లో సభ్యులుగా చేరండి మహిళల హక్కుల సాధనకై పోరాడండి

## పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 12:జిల్లాలో విస్తృతముగా మహిళా సభత్వ నమోదు జరుగుతుందని మహిళల హక్కుల సాధనకై ఐద్వా లో సభ్యులుగా చేరాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు.నల్గొండ మండలం చంద్దనపల్లి గ్రామంలో ఐద్వా సభ్యత్వం చేర్పించారు.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళ్తున్నప్పటికి రెండవ పౌరురాలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు ప్రాయం నుండి పండు ముసలి వరకు మహిళల్లపై గోరమైన అఘాత్యాలకి పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వల పరిపాలన తీరు మారకుంటే మహిళల నిష్పత్తి పడిపోతుందని అన్నారు.ఇంకా దేశంలో



అరాచకాలు పెరిగి పోతాయాన్నారు.మహిళలు ఐక్యమై పోరాటాలలోకి రావాలని కోరారు. జనవరి నుండి ఫిబ్రవరి చివరి వరకు ప్రతి గ్రామంలో సభత్వ నమోదు చేర్పించి కమిటీలు వేయనిన్నట్లు తెలియజేశారు.ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ,జిల్లా కమిటీ సభ్యురాలు తంతేనపల్లి సైదమ్మా మాజీ ఎంపిటిసి సభ్యురాలు రూపాని వెంకటమ్మ గ్రామ మహిళలు పాలడుగు సైదమ్మా, రేణుక, అంజమ్మ, చింత సుగుణమ్మ పాలడుగు సుప్రియ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# చక చకా సీసీ రోడ్డు నిర్మాణం పనులు

కుకునూరుపల్లి, జనవరి 12,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఎస్సి కాలనిలో పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు ఆదివారం ప్రారంభం అయ్యాయి. చక చకా సాగుతున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొంతం కర్ణాకర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ లు ఇండ్ల కనకయ్య ముదిరాజ్, తూమ్ మహేందర్ లు పర్యవేక్షించారు.



## నంది అవార్డు గ్రహీత నర్సాగౌడ్ కు పలువురి సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 12 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మల్లుగారి నర్సాగౌడ్ కు స్వామి వివేకానంద జయంతి తెలుగు వెలుగు ఉత్సవాల సందర్భంగా సామాజిక విశిష్టత సేవలకు గాను శనివారం రోజున నంది పురస్కారం అందుకున్నారు అందుకుగాను నేడు గంభీరావుపేటలో పలువురు నర్సాగౌడ్ కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో గడ్డమీది ప్రసాద్ రెడ్డి డాక్టర్ సత్యనారాయణ లక్ష్మీపురం రాజు గౌడ్ కోడే రమేష్ లక్కిరెడ్డి రాజిరెడ్డి గడ్డి హరీష్ రెడ్డిమల్ల రాజనర్సు మల్యాల రాజవీర్ నల్ల రాజకుమార్ తదితరులు ఉన్నారు

## చెస్ పోటీలలో విజేత కుక్కల నాగరాజు



మఠంపల్లి, జనవరి12,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో సంక్రాతి సందర్భంగా శ్రీవేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ సింగారపు సైదులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెస్ పోటీలలో మండలంలోని యాతవాకిళ్ల గ్రామానికి చెందిన హుజుర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్ స్సి సెల్ అధ్యక్షులు కుక్కల నాగరాజు విజయం సాధించారు. ఆయన విజయం పట్ల గ్రామఅంబేద్కర్ యువజన సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## క్రీడోత్సవాలను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి




ఆదిభట్ల మున్సిపాలిటీ జనవరి 12 (తెలంగాణ పత్రిక):-సంక్రాంతి పండుగ సందర్భంగా కౌన్సిలర్ కోరేకలమ్మ జంగయ్య నిర్వహించిన ఆదిభట్ల సీజన్-2 వాలీబాల్ టోర్నమెంట్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరధారుఢ్యానికి దోహద దపడతాయన్నారు.యువత ఈ అవకాశాలను సద్వినియోగపరుచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మామ,పల్లె గోపాల్ గౌడ్,పాండురంగారెడ్డి,శ్రీనివాస చారి,రాజు, ప్యాక్స్ డైరెక్టర్లు జమ్మ శ్రీశైలం,పల్లె శ్రీకాంత్ గౌడ్,నాయకులు క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 12:స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్.స్వామి వివేకానంద నేటి తరానికి స్ఫూర్తి అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందడుగు వేయాలని. పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్. అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని పుల్కల్ మండల కేంద్రం లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఉమ్మడి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్. మాట్లాడుతూ, మన దేశ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ఆయన ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఆయన స్ఫూర్తిగా దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, జనవరి12(తరంగాలు)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పీటలపై పాల్గొన్న దంపతులు రామచంద్రా చార్యులు, వెంకట శివ కుమార్ దంపతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పాఠశాల మిత్రులు



వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 12(తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో అనారోగ్య రీత్యా లడే రాజు మృతి చెందారు. ఇతనికి ఇద్దరు పిల్లలు కాగా 2002 (బ్యాచ్) పదవ తరగతి పాఠశాల మిత్రులు కలసి ఇతని కుటుంబం లో పాప పేరు మీద పోస్ట్ ఆఫిస్ లో 50 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేష్, సుమన్, రవి, తిరుపతి కృష్ణవేణి, బాబు, కట్టయ్య, చిన్న రాజు, కృష్ణ, విశ్వనాథ్, వి. రవి తదితరులు పాల్గొన్నారు.

## నాగారం ను మండల కేంద్రం చేయాలి

### - తెలంగాణ శ్రీనివాస్ నాయక్



నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న నాగారం పరిసర ప్రాంతాలను కలుపుకొని మండల కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని సామాజిక జాతీయ భావం గల నికార్సైన ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మానుకోట మాజీ శాసన సభ్యులు, ముఖ్యమంత్రివర్యుల ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని సవినయంగా విన్నవించారు నాగారం ఏడు కుంటలు, పెద్ద చెరువు, వట్టే వాగు, సుమారు 2000 లా ఎకరాల పోడుభూమి , పదలతో ప్రత్యేకంగా కాక తీయ గ్రామీణ బ్యాంక్ ఏర్పాటు చేసుకొని వర్ధిల్లిన గ్రామం ! నేడు వల సలతో, నిరుద్యోగంతో, దుర్భర, దరిద్రానికి, అభివృద్ధికి ఆమడ దూరంలో విలివేయబడ్డ గ్రామంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొరకు అన్ని రకాల భవనాలకు ప్రభుత్వ భూమి కలదు కావున చారిత్రక నేపథ్యం చూసి నాగారంను మండల కేంద్రం కై ప్రతిపాదనలు చేయాలని వేడుకోగా సానుకూలంగా స్పందించా రని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

## టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి లోక్ సభ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం గజ్వేల్ లోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బందారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాంచారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులతో కలిసి శ్రీకాంత్ రావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ నిండు నూరేళ్లు చల్లగా జీవించి, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, గజ్వేల్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, జాలిగామ మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మామిడి కృష్ణ, ప్రేమ్ కుమార్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మన్నె కృపానందం, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కర్ణాకర్ రెడ్డి, సమీర్ ఇర్షద్, నర్సింలు, నర్సంపల్లి నాగరాజు, సుధాకర్, కలీమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం బిజెపి నాయకులు

## ముఖ్యఅతిథిగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచనలతో ఈరోజు నర్సంపేట పట్టణంలో స్వామి వివేకానందుని జయంతి పురస్కరించుకొని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ....... నర్సంపేట పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహం లేకపోవడం శోచనీయం అనంతరం ఈరోజు తన జయంతిని పురస్కరించుకొని వరంగల్ రోడ్ జంక్షన్ లో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుకై భూమి పూజ చేయడం జరిగింది. స్వామి వివేకానంద గొప్పతనాన్ని వివరిస్తూ... స్వామి వివేకానంద జయంతి రోజున ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో 'జాతీయ యువజన దినోత్సవం'గా భారత ప్రభుత్వం ప్రకటించింది. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద జనవరి 12న జన్మించారు. ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవం (నేషనల్ యూత్ డే) గా జరుపుకుంటారు. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశంమళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. అప్పుడు పుట్టే ప్రేమ నుండి, తమలోని బ్రహ్మాన్ని తెలుసుకోలేని మనుష్యులను ఆదుకునే సత్ప్రవర్తన పుడుతుంది. అందరు తనవారనుకుంటేనే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందనే వేదాంత తత్వానికి చెందిన వ్యక్తి వివేకానందుడు. మీ సహచరులకు నాయకత్వం వహించే తలంపువద్దు. వారికి మీ సేవలను అందించండి.మందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు.. కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకుస్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు. ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి. 19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత ఆయనది అని ఆయన గొప్పతనాన్ని వ్యక్తిత్వాన్ని కొని ఆడారు ఇట్టి కార్యక్రమంలో..... నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, కౌన్సిలర్ గోల్యా నాయక్, బానోతు వీరన్న,సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, చిలువేరు అన్వేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూనె రంజిత్, నర్సంపేట పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, దుగ్యాల సమ్మయ్య, కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేందర్, ముత్యం శ్రీనివాస్, తౌటం నిశాంత్, వరంగటి రాజకుమార్, ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, నర్సంపేట రూరల్ ప్రధాన కార్యదర్శి రాము, నర్సంపేట పట్టణ బూత్ అధ్యక్షులు బూరుగు సాయి రాజు, అబ్బర బోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సాంప్రదాయ హరివిల్లుగా లీలావతి ట్రస్ట్ కార్యక్రమాలు

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి-తల్లిదండ్రులను వృద్ధప్యంలో ప్రేమగా ఆదరించాలి- ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత

నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి):తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పిల్లలు ప్రేమ, ఆప్యాయతగా చూసుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై పల్లె వాతావరణంలో ఏర్పా టు చేసిన ఎడ్ల బండ్లు, భోగి మంటలు, రంగవల్లులు కళాకారుల ఆటపాటలు, కోలాటాలను తిలకించారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... పూర్వం నుండి తెలంగాణ ప్రాంతంలో జనవరి మాసంలో పంటలన్నీ చేతికి రావడం ధాన్యం పాటు డబ్బు చేతికి అందుతుందని ఈ సందర్భంగా సంక్రాంతి వేల ఆనందంగా పండగ జరుపుకుంటారని ఇండ్ల నిండా ముగ్గులు వేసుకొని బంధు మిత్రులతో పశుపక్షాయులతో ఆనందంగా గడిపే వాళ్ళని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు తల్లి ప్రేమ గొప్పతనాన్ని ప్రజలతో పంచుకోవడం జరిగింది, అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన




వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మన ప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ సెక్రెటరీ గోక వినోద్ బాబు స్వప్న, స్థానిక ప్రజా ప్రతినిధులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవం

నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి)విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నర్సంపేట ప్రఖండ కమిటీ ఆధ్వర్యంలో చెన్నరావుపేట మండల కేంద్రంలో ని శివాలయం లో శ్రీ అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి ,నర్సంపేట నగర బౌద్ధిక్ ప్రముఖ్ యాదండ్ల రాజు పాల్గొని అయోధ్య రామమందిరం యొక్క విశిష్టత 500 సంవత్సరాల పోరాటాలు మందిర నిర్మాణానిక హిందూ సమాజం పడినాటివంటి కష్టాలు వివరించడం జరిగింది, ప్రతి హిందూవు శ్రీ రామడి సుగుణాలను అలవార్చుకొని ధర్మ రక్షణకై ప్రతి ఒక్కరు ముందుండాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చెల్లేటి జగదీశ్వర్ ఉపాధ్యక్షులు మాడుగుల రవీందర్ శర్మ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ సహ కార్యదర్శులు రాజేందర్ ఐలయ్య నరేందర్ బజరంగ్ దళ్ సంయోజక్ మెరుగు



శోభన్ కుమార్ సురక్ష ప్రముఖ్ చరణ్ సురక్ష సాహ ప్రముఖ్ సాయి బలోపాసన ప్రముఖ్ ప్రేమ్చంద్ రాజు మహేందర్ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దేవేందర్ రాకేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు

### బోయినిపల్లి లో స్వామి వివేకానందుడికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 12)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు స్వామి వివేకానంద, 162 వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. అనంతరం బిజెపి బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని. యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే "డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అని "వివేకానంద. అన్నాడు ఆయన ఎప్పుడు కూడా "గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని" దేనికి భయపడవద్దని స్వామీ వివేకనంద అన్నారని వారు గుర్తు చేశారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను "నేషనల్ యూత్ డే" గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రానమై ఉన్న భారతజాతిని





మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచి ఉంటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బీజేపీ కరీంనగర్ కౌన్సిల్ మెంబర్ ఉదారి నర్సింహాచారి, గంగాధర్ చారి,కల్యాణం అనిల్, దూస శ్రీకాంత్, సాయికుమార్, అజయ్ ,నవీన్,కార్తిక్, శశి,ధర్మేంద్ర, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్ లో చోరీ



గంగాధర జనవరి 12 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం మధుర నగర్ లో కరీంనగర్ నుండి జగిత్యాల రోడ్డులో గల వెంకటేశ్వర రైతు డిపో అనే ఫర్టిలైజర్ షాప్ లో శనివారం రాత్రి దొంగతనం జరిగింది. బాధితుని కథనం ప్రకారం తను శనివారం రాత్రి ఎప్పటిలాగే షాప్ కట్టేసి వెళ్లనని ఆదివారం ఉదయం వేరే పని నిమిత్తం బయటకు వెళ్ళగా షాప్ దిక్కు చూసేసరికి షాప్ స్వెటర్ సగం వరకు తెలిసి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించానని తెలిపాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు షెట్టర్ పూర్తిగా ఓపెన్ చేసి లోపలికి వెళ్లి చూసేసరికి సామాగ్రి అంతా చిందర వందరగా పడేసి టేబుల్ డ్రా లో ఉన్న లక్ష రూపాయలు దొంగలు ఎత్తుకెళ్లి నట్లు ప్రాథమికంగా గుర్తించారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గంగాధర పోలీసులు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కార్యవర్గం ఎన్నిక

### - ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మల్లమారి రంగారాజం మాదిగ

### - ఎంఎస్పి మండల అధ్యక్షులుగా సైదుల్ అరుణ మాదిగ



సిద్దిపేట/చిన్నకోదూరు, జనవరి 12 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల నూతన కార్యవర్గాన్ని ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు జేరిపోతుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పెర్క పర్శరాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్నకోదూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మల్లమారి రంగారాజం మాదిగ, అధికార ప్రతినిధిగా కొలమద్ది రంజిత్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జంగాపల్లి రాజు మాదిగ, కార్యదర్శి కొలను రమేష్ మాదిగలను... ఎంఎస్పి మండల అధ్యక్షులుగా సైదుల్ అరుణ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము రాజు మాదిగ నియమితులైనట్టు జేరిపోతుల లక్ష్మణ్ తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ టీజిఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతిని (జనవరి 12)జహీరాబాద్ మండల్ తూముకుంట గ్రామ మాజీ సర్పంచ్ అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పరామర్శించి డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించి త్వరగా కోరుకునే విధంగా చూడాలని అన్నారు



# నేషనల్ హైవే అథారిటీ రోడ్డు 33 అడుగులే నా ?

# వ్యాపారస్తుల లాభం కోసమా అధికారుల మెప్పు కోసమా !

- నాడు సర్వేలో 51 అడుగులు నేడు 33 అడుగులు
- పట్టణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారంటూ విమర్శలు
- ఏది ఏమైనా 51 అడుగులు తీయాల్సిందంటూ అంటూ యువకులు
- అన్నపురెడ్డి పల్లి అభివృద్ధిని ఎవరు ఆపలేరు ? గ్రామస్తులు




అన్నపురెడ్డిపల్లి జనవరి 12 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి పట్టణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గంలోని అశ్వరావుపేట దమ్మపేట అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి చంద్రుగొండ పట్టణాలలోని సెంట్రల్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనుల కు నిధులను మంజూరు చేయించిన ఘనత అప్పటి మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరావు అని చెప్పుకోవచ్చు తదుపరి కాంగ్రెస్ ప్రభుత్వం రావడం అటువంటి పనులను చకచగా కొనసాగించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందిం చడం అందరికీ తెలిసిన విషయమే ఇటువంటి సందర్భంలో అశ్వరావుపేట పట్టణంలోని నేషనల్ హైవే రోడ్డు అథారిటీ వారు నిబంధన ప్రకారం ప్రధాన రహదారి మధ్య సగభాగం నుండి 50 యొక్క అడుగును నిర్ధారణ చేసి పనులను ప్రారంభించారు ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇటు వంటి పనులు అన్నపురెడ్డిపల్లి పట్టణంలోని పట్టణ అభివృద్ధి కోసం సెంటర్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ లో భాగంగా గత కొంత కాలంలో సర్వే నిర్వహించి 51 అడుగులు నిర్ధారణ చేసి కొన్ని కొన్ని ప్రదేశాలలో పనులకు సంబంధించిన మార్కింగ్ కూడా ఏర్పాట్లు చేయడం జరిగింది పట్టణానికి కొందరు అభివృద్ధికి అడ్డంకులు వేస్తూ పట్టణంలోని కేవలం 33 అడుగుల రోడ్డు విస్తరణమే తీయాలని ఇప్పటికే కొందరు ఎమ్మెల్యే ని మరియు మంత్రివర్యులను కలిసినట్లు విశ్వసనీయ సమాచారం కానీ అన్నపురెడ్డిపల్లి పట్టణంలోని కొందరు యువకులు గత కొన్ని రోజుల




క్రితం పట్టణ అభివృద్ధి కోసం 51 అడుగులను వెల్లడిపును రోడ్డు అభివృద్ధి పనులు కొనసాగించాలని నిరసనలు సైతం చేసిన ఘటన లేకపోలేదు అదేవిధంగా ప్రధాన వార్త కథనాలు కొరకు పత్రిక ప్రకటనలు సైతం విడుదల చేసినట్లు తెలుస్తుంది పట్టణం అభివృద్ధికి కొందరు కావాలని అడ్డం పడుతూ రోడ్డు విస్తరణను తగ్గించే విధంగా కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఇది తగదని పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగే అవకాశం ఉందని ఇటువంటి అడ్డంకులు పడే వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వారిని పార్టీ నుంచి బహిష్కరించే విధంగా పూను కోవాలంటూ పట్టణంవాసులు కోరుకుంటున్నారు



## వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి : ఎస్ఐ ఉపేందర్




మునగాల – ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం నరసింహాలగూడెం గ్రామంలో స్వామి వివేకానంద 162 వ జయంతిని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద యూత్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్ది నాగరాజు గౌడ్ మాట్లాడుతూ భారతదేశ అవునత్యాన్ని భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన స్వామి వివేకానంద మన దేశంలో పుట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఆర్ ఎస్సై ఉయ్యాల ఉపేందర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు. చెడు మార్గాలకు దూరంగా మెలుగుతూ యువత రాబోయే తరానికి మార్గదర్శకంగా నిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు మాజీ యూత్ అధ్యక్షులు తొండల శ్రీకాంత్, గ్రామ యువనాయకులు మెంటెబోయిన కృష్ణ , ముసుకు రాజేష్, అధ్యక్షులు మజీద్, ఉపాధ్యక్షులు ముసుకు ఫణిందర్, మూసుకు అనిల్, ఉయ్యాల ఉమేష్, అభిలాష్, దోడ్ల మహేష్, వినయ్, పెద్దిసంపత్, పెద్ది భీముడు, పెద్ది సురేష్, చింతలపాటి అనిల్, కొప్పెర క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఒక ఎకరం పంట కూడా ఎండకుండా నీరు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే

## పాఖాల కట్టమైసమ్మ వద్ద పూజా కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది






నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం దబ్బ వాగు వద్ద గోదావరి జలాలకు %ఉ% పాఖాల కట్టమైసమ్మ వద్ద పూజా కార్యక్రమం నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పాకాల ఆయకట్టు రైతులతో పాటు, నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పాకాల ఆయకట్టు రైతుల యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండో పంటకు గ్యారెంటీగా సకాలంలో గోదావరి జిల్లాలు అందించే మహా సంకల్పంలో భాగంగా.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో హరీష్ రావు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న సందర్భంగా పాకాల,రంగయ్య చెరువు ప్రాజెక్టులకు గోదావరి జలాల తరలింపు ప్రక్రియను ప్రారంభించి,పూర్తి కూడా చేసి నీటి విడుదల చేసి వంద శాతం ఒక ఎకరం పంట కూడా ఎండకుండా నీరు అందించిన ఘనత గత బిఆర్ఎస్ పార్టీది, ఖానాపురం మండలం ప్రజా ప్రతినిధులకే ఘనత దక్కింది అన్నారు.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంత రైతులు,ప్రజలు నా వైపు చూడలేదు బాధాకరమైన విషయమే, అయినప్పటికీ కూడా ఆనాటి సంకల్పం ఈనాటి రైతులకు రెండో పంటకు ఉపయోగపడడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.. రైతు భరోసా 15 వేలు ఇస్తామని 12 వెలకే పరిమితం చేసి రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ.. నేడు బోనస్ ఒక బోగస్ అయింది అని అన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఊళ్లోకి వస్తే ప్రజలు నిలదీస్తారు అనే భయంతోనే రైతు భరోసా అని డ్రామా.. ఎన్నికలు అయిపోయాక అవన్నీ ఏమీ ఉండవు.. పాకాల ఆయకట్టు రైతులు యొక్క క్షేమాన్ని కోరుతూ రెండో పంటకు ఉపయోగపడే విధంగా పాకాల చెరువుకు 3 టీఎంసీల నీళు ,రంగయ్య చెరువు ప్రాజెక్టుకు 2 టీఎంసీల నీళ్లు అధికారికంగా కేటాయించబడినది.. మొత్తం కలిపి 5 టీఎంసీల నీళ్లతో 60 వేల ఎకరాల పంట పండించే అవకాశం ఉన్నది అన్నారు..అధికార పార్టీ నాయకులు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించండి,పాకాల నాయకట్టు పండే పంటకే , నల్లబెల్లి,దుగ్గొండి, చెన్నారావుపేట మండలంలో ఈ రెండు ప్రాజెక్టుల కింద ఎత్తైన ప్రాంతాలకు కూడా నీళ్ల అందించే సర్వే పూర్తయింది,రూట్ మ్యాప్ కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ దగ్గర పెండింగ్ లో ఉంది అన్నారు.. ఆనాడు పాకాల వాగు మీద 3 చోట్ల బ్రిడ్జిలు మంజూరు తీసుకొస్తే, టెండర్లు అయినటువంటి బ్రిడ్జిల టెండర్లను రద్దు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది.. టెండర్లు రద్దు కాకుంటే ఇప్పటివరకు బ్రిడ్జిలు కట్టడం పూర్తయిపోయేది అని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ టెండర్లు రద్దు చేయించడం ద్వారా అటు ఖానాపురం, చెన్నారావుపేట సంబంధించిన రైతులు పంట తీసుకురావాలన్న, కొనుగోలు కేంద్రాలకు వెళ్లాలన్న, యూరియా బస్తాలు మోసుకొని వెళ్లాలన్న, ట్రాక్టర్లు వెళ్లాలన్న, మహిళలకు,రైతులకు నడిచి వెళ్లాలన్న చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు.. ఇవన్నీ సమస్యలు దృష్టిలో ఉంచుకొని ఆనాడు ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ దగ్గర ప్రత్యేక జీవో ద్వారా 3 బ్రిడ్జిలు మంజూరు చేయించడం జరిగింది..ఇప్పటి 14 నాలుగు నెలలు అవుతుంది కాంగ్రెస్ పార్టీ వచ్చి ఎందుకు పైసా పని కూడా జరగట్లేదు అని అన్నారు.. అభివృద్ధి ఫలితాలు అందరివి, కాంగ్రెస్ రైతులు కూడా ఉంటారు వాళ్ల ఇబ్బంది నైనా గమనించి పనులు ప్రారంభించండి .. మార్పులో భాగంగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ..మార్పు అంటే నియోజకవర్గానికి వచ్చిన నిధులన్నీ వెనుకకు వెళ్లడమేనా,మార్పు అంటే టెండర్ లైన పనులన్నీ రద్దు చేయడమా,మార్పు అంటే గతంలో ప్రారంభించిన ప్రారంభించిన పనులన్నీ రద్దు చేయించి మీ సొంత కాంట్రాక్టర్లకు మీ ఏజెన్సీలకు పనులు దక్కించుకోవడం అని అన్నారు.. ఆనాడు నేను తెచ్చిన జీవోలు అన్నీ దొంగ జీవోలు అని కాంగ్రెస్ పార్టీ మూరు?లు సోషల్ మీడియాలో , ప్రెస్ మీట్ లో దుష్ప్రచారం చేసినారు.. మరి ఈరోజు ఆ జీవోల పేరు మీదనే మీ సొంత ఏజెన్సీ అయినా శ్రీమాత కన్స్ట్రక్షన్ పేరుమీద వందల కోట్ల రూపాయల కాంట్రాక్టను దక్కించుకుంటున్నారు.. మేము తెచ్చిన జీవోలు అని దొంగ జీవోలు అయినప్పుడు మరి మీ ఏజెన్సీకి ఎలా వర్తిస్తుంది.. దుష్ప్రచారం అనేది ఏదో ఒక చోట నిర్ధారించబడుతుంది అన్నారు..మేము తెచ్చిన నిధులతో కాంట్రాక్ట్ పనులన్నీ మీ సొంత ఏజెన్సీ మీద చేసుకుంటుంటే జీవోలు ఎలా చెల్లుబాటు అవుతున్నాయో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.. తాగునీటి రంగం విషయంలో డిబిఎం 38 ద్వారా 72 చెరువులను గుర్తించి ప్రత్యేక ఓటీల ద్వారా చెరువులను నీళ్లతో సమృద్ధిగా నింపడం జరిగింది.. వాటి మీద కూడా దృష్టి సారించండి అని అన్నారు.. పాకాల వాగు మీద 3 బ్రిడ్జిల పనులను త్వరలో ప్రారంభించి ఈ సీజన్లో పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు.. తద్వారా భూములకు రేట్లు పెరిగా అవకాశం ఉంది, ప్రజలకు సౌకర్యంగా ఉంటది, చెన్నారావుపేట , ఖానాపురం మండలాలకు కనెక్టివిటీ పెరుగుతది అని అన్నారు.. ఈ విధంగా ఆలోచించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓ డి సి ఎం ఎస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి,పట్టణ పార్టీ అధ్యక్షులు,పట్టణ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ,మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు,మరియు మండల, గ్రామ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

## వివేకానంద విగ్రహానికి పూలమాళలతో నివాళులర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక): భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని వివేకానంద విగ్రహానికి ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ విశ్వ వేదికపై భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద కు భారతీయులు అందరు ఆయన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అన్నారు. స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం పేరిట భారత ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. నేటి యువత వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, గజ్వేల్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, జాలిగామ మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మామిడి కృష్ణ, ప్రేమ్ కుమార్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మన్నె కృపానందం, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కర్ణాకర్ రెడ్డి, సమీర్ ఇర్షద్, నర్సింలు, నర్సంపల్లి నాగరాజు, సుధాకర్, కలిమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి -గజ్వేల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):విశ్వవేదికపై భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలను చాటిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద స్ఫూర్తితో భారతీయ యువత ముందుకు సాగాలని గజ్వేల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వివేకానంద మహనీయుడికి శతకోటి వందనాలు అర్పించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. యువతీ యువకులు అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు, స్వామి వివేకానంద జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎల్లు రాంరెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు శివకుమార్, లీగల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ, మండల ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మైస విజయ్, బారు అరవింద్, నాయకులు గణపతి, సుమతి, మమత, వనజ, స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ మాజీ ఎంపీపీ, తాజా మాజీ సర్పంచ్ స్వర్గీయ మల్లంరాజు స్మారకార్థం వాలీబాల్ టోర్నమెంట్


### మల్లంరాజు స్వగ్రామం కొల్గూర్ లో మల్లం సుమతి ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహణ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మాజీ ఎంపీపీ, కొల్గూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్వర్గీయ మల్లం రాజు స్మారకార్థం గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ మల్లం సుమతి ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ను మల్లం సుమతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో గజ్వేల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి ఇరవైకి పైగా జట్లు పోటీలలో పాల్గొన్నాయి. మల్లేశంగౌడ్, జెగ్గరి బైరయ్య, సాయగౌని నర్సింలు గౌడ్, మల్లం పుల్లయ్య, బాగిరెడ్డి నీరుడి సాయిలు, జీడిపల్లి చంద్రారెడ్డి, సురేందర్ రెడ్డి, సాయగౌని నాగరాజు గౌడ్, నందాల పవన్, నీరుడి లక్ష్మినారాయణ, గౌడుగు యాదగిరి, గౌడుగు బాలకిషన్, బాగోని నరేష్ గౌడ్, సాయగౌని సాయికుమార్ గౌడ్, వంజరి బాలకిషన్, గౌడుగు కరుణాకర్, చిన్నారం చందు, రెకిష్టాడ్డి, నర్సింలు, మల్లం ప్రసాద్, జెగ్గరి మనోజ్ కుమార్, జెగ్గరి సాగర్, జీడిపల్లి కమలాకర్ రెడ్డి, పాపం సత్తయ్య,డాకాని స్వామి, నీరుడి రాజు, కర్రోల కనకయ్య, కమ్మరి నాగరాజు, కొలిచేల్మి దీరజ్, మన్నే పరమేష్, గ్రామా క్రీడాకారులు అజయ్, మహేందర్, మధు, పింటు నాగరాజు, అర్జున్, సాయి, యేసు రాజు, సందీప్, ప్రదీప్, వంశీ పాల్గొన్నారు. విజేతలైన క్రీడాకారులకు త్వరలోనే బహుమతులను ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకురాలు మల్లం సుమతి తెలిపారు.

# ప్రియతమ నాయకులు దివంగత మహమ్మద్ ఫరీద్ ఉద్దీన్ (మాజీ మంత్రి) ప్రేమపూర్వక మెగా జాబ్ మేళా

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 12)జహీరాబాద్ లో మెగా జాబ్ మేళా 2025 మొదటి సారి మన ప్రియతమ నాయకులు దివంగత మహమ్మద్ ఫరీద్ ఉద్దీన్ (మాజీ మంత్రి) ప్రేమపూర్వక స్మృతిలో 23 జనవరి 2025 గురువారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 వరకు వీరి సంరక్షకత్వంలో: మహమ్మద్ తన్వీర్ బి.సివిల్ (ఎక్స్ టి ఎస్ ఐ డి సి చైర్మన్) ఈవెంట్ ఆర్గనైజ్డ్ సపోర్టెడ్: మహ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్ ఏరోనాటికల్ ఇంజనీర్ (ఏఐఎంఐఎం సీనియర్ నాయకుడు) మన్నన్ ఖాన్ (డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్) సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది ఆసక్తి గలవారుచిరునామా: ఫ్రెండ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్ తాండూరు రోడ్ జహీరాబాద్ ఎం ఎన్ సి లు %ఢ% దేశీయ కంపెనీలు పాల్గొనబోతున్నాయి వివిధ ఉద్యోగ రంగాలు ఐటి ఉద్యోగాలు నాన్ ఐటి ఉద్యోగాలు బ్యాంకింగ్ కస్టమర్ సపోర్ట్ ఫార్మా అగ్రికల్చర్ అకౌంటెంట్ అన్ని రకాల ఇంజనీరింగ్ ఉద్యోగాలు టీచర్స్ ఉద్యోగాలు ఫార్మసీ ఉద్యోగాలు లాజిస్టిక్స్ ఉద్యోగాలు కార్ డ్రైవర్ల ఉద్యోగాలు టెక్నీషియన్, పికింగ్ ప్యాకింగ్ ఫీల్డ్ జాబ్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ మరియు మరెన్నో ఈ జాబ్ ఫెయిర్‌లో అవసరమైన విద్య 7వ 10వ తరగతి – ఏదైనా డిగ్రీ




బీటెక్ బిఇ, ఎంటెక్ బి కామ్ బి ఎస్ సి ఎం ఎస్ సి ఐటిఐ డిప్లొమా డి ఫార్మ్ బీఫార్మ్ ఎం ఫార్మ్ ఏదైనా ఉత్తీర్ణత సాధించిన ఫ్రెషర్లు లేదా అనుభవజ్ఞులైన అభ్యర్థులు.స్పాట్ ఆఫర్ లెటర్‌లతో 100 కంటే ఎక్కువ కంపెనీలు పాల్గొనబోతున్నాయి సివి యొక్క 10 కాపీలతో భారతదేశం నలుమూలల నుండి ఫ్రెషర్లు లేదా అనుభవం ఉన్న వారందరికీ మేము ఉద్యోగార్థులకు స్వాగతం పలుకుతున్నాము ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరై పాల్గొన్నాలని కోరుచున్నారు

# స్వామి వివేకానంద 163.వ.జయంతి వేడుకలు

కొడిమ్యాల జనవరి 12. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాన్ని వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు.ముందుగా వివేకానంద సేవా సమితి అధ్యక్షులు గంగాచారి కొబ్బరికాయ కొట్టి స్వామి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అనంతరం వివేకానంద సేవా సమితి సభ్యులు,యువకులు స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయులు జన్మించిన ఈ గడ్డపై ఒక మహనీయుని జననము ఈ దేశానికి వెలుగునిచ్చిందని, ఆ వెలుగు ప్రపంచానికి దారి చూపించిందని తెలుపుతూ, భువనేశ్వరి దేవి విశ్వనాథ దత్త అనే పుణ్య దంపతులకు 1863 జనవరి 12 ఆరోజు మకర సంక్రాంతి పర్వదినంబున జన్మించిన ఆ మహనీయుడే స్వామి వివేకానందుడని తెలిపాడు. హిందూ ధర్మ సిద్ధాంతాన్ని, భారతీయ సంస్కృతి ఆపరంపర వైభవాన్ని ప్రపంచానికి అందించి ఒక దారి చూపించిన మహనీయుడు వివేకానందుడు అని కొనియాడారు.జయంతి పురస్కరించుకొని వివేకానందుడు కన్న కలలు సహకారం చేసే దిశలో అడుగులు వేస్తూ హిందూ ధర్మాన్ని రక్షిస్తూ, భారతీయ సంస్కృతి పరంపర వైభవాన్ని



కాపాడాలని యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు బూస గంగాధర్, చేన్న దేవేందర్ బల్ల చిన్న అంజయ్య.నాంపల్లి రామచంద్రం, మంచాల శ్రీనివాస్, బొమ్మ సురేష్,విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం శ్రీనివాస్, అంకం జనార్ధన్, ఎర్రోజు శ్రీధర్, శ్రీనివాస్. భాజపా మండల అధ్యక్షుడు బండ నరసింహ రెడ్డి, నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, వడ్లకొండ బుచ్చి రాములు,తదితరులు యువకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జగిత్యాల జనవరి 12(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్ లో ఆదివారం విశ్వశాంతి ఉన్నత పాఠశాల 2003-04 బ్యాచ్ విద్యార్థులు 21 సంవత్సరాల తరువాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని ఆనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ, తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా తమతో పాటు చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కడకుంట్ల అభయ్ రాజ్, తూం ప్రదీప్, జుంజూరి రాజేంధర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి రామస్వామి ,కుంబాల శ్రీనివాస్ రెడ్డి,నిమిషకవి శేఖర్ ,గుర్రాల సాయికృష్ణ, వేల్పుల గంగారాజం, రవీంధర్, పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్వామి 163 జయంతి వేడుకలు

ముస్తాబాద్ జనవరి12 (తెలంగాణ పత్రిక)భారత యువతలో చైతన్యాన్ని రగిల్చి, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసి దేశ ఔన్నత్యాన్ని చాటిన శ్రీ స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొనిముస్తాబాద్ మండల కేంద్రంలో అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ అధ్యక్షతన 163 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమ లో సెస్ డైరెక్ట్ అంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా బి సి స్టడీ సర్కిల్ డైరక్టర్ జెల్ల వెంకటస్వామి భాజపా మండల ప్రధాన కార్యదర్శి సొల్ల క్రాంతి కుమార్,కారెడ్ల రమేష్ రెడ్డి, మీసా శంకర్ మెంగని మహేందర్, జిల్లెల్ల మల్లేశం, గోపీ,శ్రీకాంత్ , కార్తీక్, కృష్ణ, రామ్ గోపాల్, వరి వెంకటేష్, మహేష్, ప్రభాకర్ రావు ,ఒరగంటి సత్యం , దీటి సత్యం, దేవేందర్, స్వామి వివేకానంద విగ్రహ దాత ఏళ్ల రామ్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



# యువ కాంగ్రెస్ నేత తల్లి దశదిన ఖర్మ కార్యక్రమం కి హాజరైన జగదీశ్వర్ గౌడ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 12, (తెలంగాణ పత్రిక) శేరిలింగంపల్లిప్రతినిధి.. అమీన్పూర్ కె. ఎస్. ఆర్ కాలనిలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ కి చెందిన యువనేత హరీశ్ గౌడ్ మాతృమూర్తి అనసూయ గౌడ్ పది రోజుల క్రితం మెదక్ జిల్లా నర్సాపూర్ ఫారెస్ట్ రోడ్ రోడ్ ప్రమాదంలో మృతి చెందింది విదితమే ఎల్.ఐ.జి లోని బి. హెచ్. ఈ. ఎల్ ఇంజనీర్స్ అండ్ ఆఫీసర్స్ అసోషియేషన్ గ్రౌండ్స్ రామచంద్రపురంలో ఆదివారం రోజున జరిపిన దశదినఖర్మ కార్యక్రమం కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యి ఆమె చిత్ర పటానికి పూలు చల్లి అంజలి ఘటించారు. అలాగే వారి తండ్రీ యం.యాదగౌడ్ సోదరులు సుధాకర్ గౌడ్ , సురేష్ గౌడ్ లకి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాల రవికుమార్ గౌడ్, కె.రాంబాబు, సురేష్ యాదవ్, కొండా అశోక్ గౌడ్, నవీన్ నేత, బాలు



కిరణ్, రాజిరెడ్డి, పత్తి నాగరాజు, కుతాడి రాజు, మహిపాల్ రెడ్డి, శంకర్ , సాయిగౌడ్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

మల్లాపూర్ జనవరి 12 2025 (తెలంగాణ పత్రిక)స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నడుకుడ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకను ఘనంగా జరుపకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు మీసాల చిన్నారెడ్డి గారు, ముద్దం రాజశేఖర్ రెడ్డి, అప్పం చిన్నరెడ్డి మరియు స్వామి వివేకానంద సంఘ అధ్యక్షులు రమణరాజు, సంఘ సభ్యులు రేగుంట సాయికుమార్, రేగుంట శ్రీకాంత్, సాయికిరణ్, వినీత్అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు తలారి ప్రేమ్, గంగారాం(%ఖీూ%), తలారి వినీత్, ప్రసాద్ మరియు గ్రామ సభ్యులు నడుకుడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.. మారుతున్న సమాజంలో స్వామివివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.



# భారతీయ యువతర వీరుడు స్వామి వివేకానంద

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

హుజురాబాద్ జనవరి 12 (తెలంగాణ పత్రిక)భారతీయ యువతర వీరుడు, ఆధునిక భారత జాతీయవాదానికి పితామహుడు , భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు వివేకానంద స్వామి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కొనియాడారు. బిజెపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున వివేకానంద స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 12న స్వామి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా భారతీయులు ప్రతి ఏడాది జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడన్నారు. ముఖ్యంగా 1893లో చికాగోలో జరిగిన సర్వమంత సమ్మేళన సభలో స్వామి వివేకానంద చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయన్నారు. స్వామి వివేకానంద ప్రసంగం పాశ్చాత్య ప్రపంచానికి హిందూ తత్వశాస్త్రాన్ని పరిచయం చేసిందన్నారు. తన పుస్తకాలలో ప్రాపంచిక సుఖాలు,అనుబం ధాల నుండి మోక్షాన్ని పొందటానికి నాలుగు మార్గాలను వివరించారని, అవే రాజయోగం, కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగమన్నారు. వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందు కొనసాగాల



న్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ అధ్యక్షులు జీడిమల్లేష్, మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి,కంకణాల రామారెడ్డి, రాజేష్ ఠాకూర్, కైలాష్ కోటి గణేష్,ఇటుకల స్వరూప, మోతే స్వామి, గండికోట సమ్మన్న,గిరవేణి విజేందర్, మోడ%శీ% రాజు, రాకేష్ ఠాగూర్, బల్సుకురి రాజేష్, కొమ్ము అశోక్, కొండ్లె నగేష్, గర్రెపల్లి నిరూప రాణి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, శనిగరపు రవి, శ్రీవర్తి ప్రవీణ్, దేవులపల్లి నవీన్, పసునూటి శివ, గట్టు రాకేష్, శ్రీవర్తి అఖిల్, యంసాని సమ్మయ్య,కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, గుర్రపు పరుశు రామ్ జోర్కా శ్రీనివాస్,పుల్లూరీ ప్రశాంత్, సిరియాల విజయ్,వెల్ది ఉదయ్,మోతే అర్జున్, పెంటూ,అరవింద్, మురికి మహేష్, సిరియాల విజయ్ కుమార్,బొజ్జ శరత్, మీరు పూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జన్ను థామస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత ధర్మసాగర్

ధర్మసాగర్ జనవరి 12 (తెలంగాణ పత్రిక): ఆదివారం కాజీపేట మండలం ఫాతిమా నగర్ సెయింట్ గాబ్రియల్ పాఠశాల మైదానంలో జన్ను థామస్ డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ఎలుకతుర్తి మాజీ ప్రెసిడెంట్ స్మారకార్థం రెండవ వర్ధంతి సందర్భంగా ఫాతిమానగర్ లో వారి కుమారులు జన్ను ఇవన్స్ జన్ను మార్టిన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంటులో భాగంగా ఫాతిమానగర్ ధర్మసాగర్ జట్లు ఫైనల్ లో తలపడగా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన కెప్టెన్ పుట్ట ప్రశాంత్ జట్టు విజయం సాధించడం జరిగింది. ఫైనల్ తుది మ్యాచ్ లో ధర్మసాగర్ జట్టుకు చెందిన తరుణ్ 50 పరుగులు తీసి బొడ్డు ప్రభుదేవ్ నాలుగు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో పుట్ట సుధాకర్ లోడీ సంస్థ పొన్నం శ్రీనివాస్ ఏం డి ఎస్ డెంటల్ భద్రకాళి హాస్పిటల్ హెూటల్ గ్రాండ్ గాయత్రి ధర్మసాగర్ క్రికెట్ టీం సభ్యులు బొడ్డు ప్రభుదేవ్ గబ్బెట అగస్టీన్ తరుణ్ మనోజ్ అనిల్ కొట్టే అవినాష్ యాదగిరి చైతన్య కుమార్ పుట్ట ప్రదీప్ శ్రీకాంత్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.





# వెల్మెల గిరిజనుల భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

-:వెల్మెల గిరిజనుల భూ అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులను విధుల నుండి తొలగించాలి

-:ప్రభుత్వాలు మారిన పేదల భూములు దోచుకునే పద్ధతి మారలేదు

- పేద గిరిజనుల భూములు లాక్కొని బడా బాబులకు ఇవ్వడం మేనా... ప్రజా పాలన అంటే..?

- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 12:వెలిమెల గిరిజనుల భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, గిరిజనుల భూ అక్రమాలకు పాటుపడిన రెవెన్యూ అధికారులను విధుల నుండి వెంటనే తొలగించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కార్యకర్తల సమావేశం సంగారెడ్డిలోని సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాంచంద్రాపూర్ మండలం వెల్మెల తాండ గిరిజనుల భూములను బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం దారుణం అని అన్నారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 362. 364. లో గల భూముల్లో గిరిజనులు 80 సంవత్సరాలుగా సాగు చేసుకుంటు బతుకుతున్నారు ప్రభుత్వాలకు అధికారులకు విన్నవించుకున్న వారి చుట్టు ప్రదక్షిణలు చేసిన పట్టాలు మాత్రం ఇవ్వలేదని అన్నారు. 2024 డిసెంబర్ నెలలో బడాబాబులకు పరిశ్రమ వేతులకు గిరిజను ల భూముల్ని కొత్తగా 12 సర్వే నెంబర్లను సృష్టించి వారికి రిజిస్ట్రేషన్లు చేయడం దుర్మార్గమని అన్నారు. కాకులను కొట్టి గద్దలకు వేయడం అంటే ఇదేనేమో అని అన్నారు.పేద గిరిజనుల భూములు. లాక్కొని బడా బాబులకు ఇవ్వడమేనా ప్రజా పాలన ప్రభుత్వం...? ప్రభుత్వాలు మారిన దళితులు గిరిజనులు బలహీన వర్గాల పేదల నుండి భూములు లాక్కోవడం మారలేదని అన్నారు. బడా బాబులకు కట్టబెట్టిన భూముల రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని, తిరిగి ఆ భూములను గిరిజనులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజనులకు అండగా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్. కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# స్వామి వివేకానంద గొప్పతత్వ బౌహూముక ప్రజ్ఞాశాలి

## యువతకు స్వామి వివేకానంద చూపిన మార్గం అనుసరణీయం నీలం మధు ముదిరాజ్-ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నీలం మధు ముదిరాజ్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 12నేటి యువత స్వామి వివేకానంద ను చూసి నేర్చుకోవాల్సింది. అనుసరించాల్సింది. ఎంతో ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పటాన్చెరువు మండలం చిట్కుల్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వామి వివేకానందుడు ప్రపంచ దేశాలు గుర్తింపు పొందిన తత్వ వేత్తగా. బౌహుముక ప్రజ్ఞశాలిగా కీర్తి పొందారని ఆయన అన్నారు దేశ భవిష్యత్తు యువతతోనే ఉందని ఆయన చెప్పిన మాటలు అక్షరాల సత్యం అని ఆయన తెలిపారు. అన్ని భాషల్లో అనార్గాళంగా మాట్లాడి సందేశం ఇచ్చే ప్రముఖ వ్యక్తిగా నిలిచారన్నారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్తగా కూడా అనేక సందర్భాల్లో ఆయన కలంతో హిందుతత్వాన్ని చాటి చెప్పారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు యువజన సంఘల సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



మల్లాపూర్ జనవరి 12 2025 (తెలంగాణ పత్రిక)అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఇందులో కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి పుంద్ర శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎంసి వైస్ చైర్మన్ నారాయణ, అంతటపుడుల నరసయ్య డైరెక్టర్ నూతపల్లి రాజం, లక్ష్మారెడ్డి, ఆనంద్ గౌడ్ సిరిపురం రవి మిట్టపల్లి జీవన్ రెడ్డి ఎర్ర భూమయ్య, బండారి రమేష్, గోపిడీ శేఖర్ రెడ్డి

## ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు



గంగాధర(తెలంగాణ పత్రిక, జనవరి, 12) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో ఈ రోజు స్వామి వివేకానంద, 162 వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. అనంతరం బిజెపి నాయకులు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ నూతన మండల అధ్యక్షుడు పంజల ప్రశాంత్, మరియు జిల్లా నాయకుడు శ్రీపతి చంద్రశేఖర్, రేండ్ల శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జ్ ఆంజనేయులు, కత్తి లక్ష్మణ్, శ్రీశైలం, రాపాల సుభాష్, రేణికుంట రమేష్, రేణికుంట శ్రీనివాస్ వెంకటేష్, పుల్ల కనకయ్య అలువాల శ్రీనివాస్ మరియు ప్రజలు తదితరులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వివేకానంద స్వామి 163 జయంతి వేడుకలు చేసిన కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్ జనవరి 12 (తెలంగాణ పత్రిక)భారత యువతలో చైతన్యాన్ని రగిల్చి, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసి దేశ ఔన్నత్యాన్ని చాటిన శ్రీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి గారి అధ్యక్షతన 163 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బి జె పి మండల అధ్యక్షులు గా శివ



మఠంపల్లి, జనవరి12,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గా మండలంలోని మట్టపల్లి గ్రామానికి చెందిన బొమ్మనబోయిన శివను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారిచేశారు. ఈసందర్భంగా శివ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో భాధ్యతలు అప్పగించిన మాజీఎమ్మెల్యే, నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి శానంపూడి సైదిరెడ్డి కి, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి కి, నియోజకవర్గఇంచార్జి చల్ల శ్రీలత రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

కోర్టుచౌరస్తా, : హత్య కేసులో ఒకరికి జీవితఖైదు విధిస్తూ జిల్లా జడ్జి బీ ప్రతిమ శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన రామంచ కుమారస్వామి మేస్త్రీ పని చేసేవాడు. ఇతడికి హనుమకొండ జిల్లా ల్యాడల్ల గ్రామానికి చెందిన శ్రీలతతో వివాహమైంది. కొద్ది రోజుల తర్వాత కుమారస్వామి పని మానేసి.. మద్యానికి బానిసై భార్యను వేధించసాగాడు. దాంతో ఆమె తల్లిగారింటికి వెళ్లింది. పెద్ద మనుషులను తీసుకొని వస్తేనే నీ భార్యను పంపిస్తామని అత్తింటివారు చెప్పడంతో అప్పటి సర్పంచ్ భర్త వాసుదేవారెడ్డిని కలిశాడు. పంచాయితీ పెట్టించమని కోరగా, అందుకు ఆయన ఒప్పుకోలేదు. దీంతో వాసుదేవరెడ్డి కుటుంబంపై కుమారస్వామి కక్ష పెంచుకున్నాడు. 2023 డిసెంబర్ 4న సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో వాసుదేవరెడ్డి ఇంటికి కుమారస్వామి వెళ్లాడు. ఇంటి ముందు ఒంటరిగా కూర్చున్న వాసుదేవరెడ్డి తల్లి మట్ట లక్ష్మిని కుమారస్వామి కత్తితో పొడవగా ఆమె చనిపోయింది.

# యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండించిన

## ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు

ముస్తాబాద్ జనవరి 12 (తెలంగాణ పత్రిక)ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందన్నారు. ఎన్నుకున్న ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, అరాచకాలకు చిరునామాగా మారిందని, దాడులు, గుండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందన్నారు.మా పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. వెంటనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలతో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన ముస్తాబాద్ మండల



బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, ఉమ్మడి జిల్లా కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి డిమాండ్ చేశారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**-కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలి.**

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు.**

హుజురాబాద్ జనవరి 12 (తెలంగాణ పత్రిక):ఆదివారం రోజున పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పెరుగు అశోక అధ్యక్షతన గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పండుగ పూట కూడా గ్రామపంచాయతీలో వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని, మండల అధికారులకు కార్మికులతో పనులు చేయించుకునే దానిమీద ఉన్న శ్రద్ధ వేతనాలు చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు, ఒకపక్క పంచాయతి రాజ్ శాఖలో, వందల కోట్ల నిధులు మూలుగుతున్నప్పటికీ, కొన్ని గ్రామపంచాయతీలో మాత్రం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు జీతాలు పెండింగ్ పెడుతున్నారని, సంక్రాంతి పండుగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వాన్ని విమర్శించారు, ప్రభుత్వం జనవరి ఒకటో తేదీనే పంచాయతీ కార్మికులకు నేరుగా జీతాలు అకౌంట్లో పడతాయని చెప్పి, ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని, పంచాయతీ కార్మికులకు పర్మనెంట్ చేసేంతవరకు, కనీస వేతన 26,000 ఇచ్చే అంతవరకు, మల్టీ పర్పస్ జీవోను రద్దుచేసి కేటగిర్ల వారిగా పనులు చేపించేంతవరకు



ప్రమాదవశాస్తూ మరణించిన కార్మికుల కుటుంబాన్ని పది లక్షలు అందించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం చేసేంతవరకు, దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మ్యాకమల్ల రాము, కుమార్, సారయ్య, కే ఆదిరెడ్డి, సంపత్, భద్రయ్య, రమేష్, రవి, సతీష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# వివేకానంద జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

జనవరి 12 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంస్వామి వివేకానంద జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకా నంద స్టేడియంలో ఆదివారం రోజున నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ లత తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు ప్రశంస పాత్రలను అందజేసారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని,స్వామి వివేకానంద సమాజం పైన అత్యంత ప్రభావం కలిగిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడని,భారత దేశాన్ని ప్రేమించి,భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన గొప్ప వ్యక్తి అని,వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్స



వంగా నిర్వహించుకుంటున్నామని,ప్రపంచానికి ఒక గురువు స్థానంలో భారత దేశాన్ని ఉంచేలా యువత సన్మార్గంలో నడవాలని,స్వామి వివేకానందచూపిన బాటలో దేశ యువత ముందుకెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు



పాలకుర్తి/హైదరాబాద్,జనవరి 12(తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రజారామ్మోహన్ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైద్రాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. లి సిఎం వారితో అనేక అంశాలపై ఆత్మీయంగాచర్చించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి కీలకమైన అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక సంక్రాంతి పండుగను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకువచ్చాయని ప్రశంసించారు. ముఖ్యమంత్రితో సమావేశం సందర్భంగా వారు పలు అభివృద్ధి సమస్యలను ప్రధానంగా ప్రస్తావించి,వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి మద్దతు తీసుకున్నారు.

# ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్ జనవరి 12 (తెలంగాణ పత్రిక)ఆదివారం రోజున ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రియాంక గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి నాయనమ్మ రూపం త్యాగాల కుటుంబం లో పుట్టిన బిడ్డ ధైర్యసాహసాలను పుణికిపుచ్చుకున్న నేటిఇందిర... శ్రీమతి ప్రియాంక గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తదనంతరం కేక్ కట్ చేసి వారు ఈ దేశానికి సేవ చేయాలని వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జలరాజు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వివేకానందుడి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్



జనవరి 12 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంపట్టణంలోని మార్కెట్ వెనుక స్వామి వివేకానంద విగ్రహానికి జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..యువత వివేకానందుడి ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని సూచించారు. భారతదేశ ఔనత్యాన్ని, సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడని కొనియాడారు. యువత చిన్నతనం నుంచే వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ తరం యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత మంచి మార్గంలో నడుస్తూ సమాజ సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దికుంట గ్రామస్తులపై నక్కదాడి...







ముస్తాబాద్ జనవరి (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం, మద్దికుంట గ్రామంలో నలుగురు వ్యక్తులపై నక్క దాడి చేసింది. నక్క దాడిలో సూత్రం రాధమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడింది. తెల్లవారుజామున వాకిలి ఉడుస్తున్న సూత్రం రాధా (34), పొలం పనులకు వెళ్తున్న డిటి సత్తయ్య (40) తెర్లుమద్ది కిషన్ (32) నక్క దాడి చేయడంతో గాయాలయ్యాయి. రాధామ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు సిరిసిల్ల లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన క్షతగాత్రులను మూస్తాబాద్ మండల ఏరియా ఆస్పత్రికి తరలించారు. అదే విధంగా గాయపరిచిన నక్కను గ్రామస్తులు కొట్టి చంపారు.

## డీ-4 కెనాల్‌కు గండి.. నీట మునిగిన మన్నెంపల్లి ఎస్సీ కాలనీ..



కరీంనగర్ : తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి వద్ద తోటపల్లి రిజర్వాయర్ నుంచి మానకొండూర్‌కు నీటిని తరలించే డీ- 4 కాలువకు ఆదివారం తెల్లవారుజామున గండి పడింది. అంతే కాకుండా ఎస్సీ కాలనీ వద్ద కాలువ నాసిరకంగా ఉండడం వల్ల తరచూ తెగిపోతుంది. ఇప్పటివరకు ఐదు సార్లు తెగినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. తరుచూ కాలువకు గండి పడి ఇండ్లలోకి నీళ్లు చేరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మరోసారి ఇలా జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.కాలువకు గండి పడటంతో దిగువ ప్రాంతంలో ఉన్న ఎస్సీ కాలనీలోని వీధులు జలమయమైనాయి. దిగువ ప్రాంతంలో ఉన్న పంట పొలాల్లోకి వరద చేరింది. దీంతో గ్రామంలోని ఎస్సీ కాలనీలోని నివాస గృహాల్లోకి పెద్ద ఎత్తున వరద వచ్చింది. తెల్లవారు జాము నుంచి పెద్ద ఎత్తున వరద నీరు గ్రామంలోకి చేరుతున్నందున స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. తోటపల్లి రిజర్వాయర్ నుండి డీ-4 కాల్వ ద్వారా తిమ్మాపూర్ మానకొండూరు మండలాల్లోని పలు గ్రామాలకు ఈ నీరు చేరుతుంది. అయితే మన్నెంపల్లి నుండి మానకొండూర్ కు నీళ్లు వెళ్ళేందుకు అక్కడ రైతులు చిన్న చిన్న కాలువల తూములను మోసవేశారు. అంతే కాకుండా ఎస్సీ కాలనీ వద్ద కాలువ నాసిరకంగా ఉండడం వల్ల తరచూ తెగిపోతుంది. ఇప్పటివరకు ఐదు సార్లు తెగినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. తరుచూ కాలువకు గండి పడి ఇండ్లలోకి నీళ్లు చేరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రభుత్వం స్పందించి మరోసారి ఇలా జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.కాలువకు గండి పడటంతో దిగువ ప్రాంతంలో ఉన్న ఎస్సీ కాలనీలోని వీధులు జలమయమైనాయి. దిగువ ప్రాంతంలో ఉన్న పంట పొలాల్లోకి వరద చేరింది. స్థానిక మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ వెంకటేష్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయం తెలియడంతో తక్షణం చేపట్టాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలెక్టర్ పమేలా సత్పతిని ఆదేశించారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మన్నెంపల్లికి వచ్చారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇండ్లు లేని దళితుల పై దౌర్జన్యం

**- ఇల్లు లేని నిరుపేదలపై కొందరు వ్యక్తులు దౌర్జన్యం**

**- మోటర్ పెట్టి నీళ్లను గుడిసెల్లోకి వదిలిన వ్యక్తులు**

నర్సంపేట జనవరి 12( తెలంగాణ పత్రిక ప్రతినిధి) దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గ కార్యకర్తలు నర్సంపేట లో ఎన్టీఆర్ నగర్ లో 2021 లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇండ్లు లేని దళితులు ఆ ఏరియాలో ఉండబడిన చలమల్ల గంగాధర్ భూమిలో సుమారు 120 మంది గుడిసెలు వేసుకున్నారు, అప్పటినుండి అక్కడనే జీవనం కొనసాగిస్తున్నారు 2024లో ఆర్డీవో , నర్సంపేట ఎమ్మార్వో కి సర్వే చేయమని మేము పెట్టింది మరి వర్షాలు తీవ్రత ఉండడం మూలాన ఎన్టీఆర్ నగర్ ప్రజలను ప్రభుత్వము సురక్షిత ప్రాంతాలకు తరలించినారు. తర్వాత గుడిసెలను కరెంటును సర్వికర్లను గుడిసెల పైన పదాలను బైరి రాజు వేల్పుల శీను చిలువేరు కొమరయ్య అను వ్యక్తులు వాటిని తొలగించినారు మరి 10/1/ 2025 లో నర్సంపేట ఆర్డీవో మరియుఎమ్మార్వో ,ఆ ప్రదేశాన్ని మేము గుడిసెలు వేసుకున్న స్థలాన్ని పరిశీలన చేసినారు అదేరోజు రాత్రి బైరు భవాని బైరి రాజు వేల్పుల శీను వేల్పుల కన్నయ్య చిలువేరు కొమురయ్యలు వాగుల నుండి మోటార్ల ద్వారా మా గుడిసెల్లోకి నీళ్లన్నీ నింపినారు, ఈ విషయము గుడిసెల్లోని వ్యక్తులు అడుగగా వేల్పుల శీను మీ దిక్కునడు చెప్పుకోండి మీ అంతు చూస్తామని బెదిరించినారు మరి ఉండడానికి ఇల్లు లేని వారు ఈ గుడిసెల్లో మంచాలు చెద్దర్లు బియ్యము తినుబండ పదార్థాలు మొత్తం నాని నాయి కావున దయమైయులైన అధికారులు ముఖ్యంగా రెవెన్యూ అధికారులు దాన్ని స్పందించి మరి బైరి భావాన్ని కి మా మీద ఎందుకు ఇంత కోపము ఉన్నదో మాకేం తెలుస్తలేదు కనుక స్థలాన్ని వెంటనే సర్వే చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము .ఈ కార్యక్రమంలో గణిపాక అశోక్



ఇరుకుల్ల శీను బాదవత్ సక్రు అల్లం రాజక్క గండికోట సమ్మక్క రాజన్న నరసమ్మ ఎదురైన నరసమ్మ ఎండి అమీనా ఎండి పాషా మొద్దు కోమల నిమ్మల సంధ్య ముద్దు మమత లక్క మమత ఇరుకుల్ల రవి రాపోలు వెంకన్న రాస మల్ల మమత తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి లో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**- మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో**

వెల్దుర్తి మండలం జనవరి 12తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పడిగే దాసు ఆధ్వర్యంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివేకానందుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంగడిపేట శ్రీనివాస్ .మాజీ అధ్యక్షుడు కోదండమ్ ,శేఖర్ గౌడ్ మండల నాయకులు బాలకిషన్, టైలర్ పోచయ్య , బూత్ అధ్యక్షులు సుభాషి నర్సింలు, మహేష్ గౌడ్ హరిబాబు, విక్రమ్, నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది

# కేసముద్రం పట్టణంలో శ్రీ దన్వి టేస్టీ డిలైట్ రెస్టారెంట్ ప్రారంభం...

**- ముఖ్యఅతిథిగా మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్.**

కేసముద్రం ప్రతినిధి, జనవరి 12( తెలంగాణ పత్రిక)ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలో మార్కెట్ రోడ్ లో మండల రమేష్ ముదిరాజ్ ప్రొప్రైటర్ శ్రీ ధన్వి టేస్టీ డిలైట్ రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్



మాట్లాడుతూ జాతి బిడ్డలు వాణిజ్య వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని, పేరు చివరన ముదిరాజ్ అని రాసుకోవాలని, ఎదుగుతున్న ముదిరాజ్ బిడ్డలకు మెపా ఎల్లవేళలా అండదండగా ఉంటుందని ఈ సందర్భంగా మండల రమేష్ ముదిరాజ్ నీ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి అశోక ముదిరాజ్, మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు సింగని మహేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గైరబోయిన మహేందర్ ముదిరాజ్, యాకయ్య ముదిరాజులు పాల్గొన్నారు.

# మునిగలవీడు లో చదివాం..



**- ఎన్నేళ్లకెన్నాళ్లకు కలిశాం.**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 12: మునిగల వీడు హై స్కూల్ చదువుల తల్లి ఒడిలో చదివాం..ఎన్నేళ్లకెన్నాళ్ళకుకలిశాం.. కులాసాగున్నారా..ఏం చేస్తున్నారు? పిల్లలెందరు? ఏం చదువుతున్నారు?ఎక్కడుంటున్నారంటూ 2000-1 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మండలంలోని మునిగిలవీడు జెడ్ పి హెచ్ ఎస్ లో ఏర్పాటు చేసుకున్న గెట్ టుగెదర్ లో ఒకరినొకరు ఆత్మీయంగా గుక్క తిప్పుకొని ప్రశ్నల వర్షం కురిపించుకుంటూ పలకరించుకున్నారు.వేదికపై నాటి స్మృతులు చెప్పుకొని పరవశించారు. విద్యాబుద్ధులు చెప్పిన టీచర్స్ కె.రామారావు, రామానుజాచార్యులు,కళాధర్ రాజు,వీరమల్లు, యాకూబ్‌రెడ్డి,రమేష్,జ్యోతి,సునీత,సుందరాచార్యులు,ఉప్పలయ్య,వెంకటేశ్వర్లు, అప్పటి పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుంటూరు శ్రీనివాస్ లనుపాదాభివందనంచేసి,పూలమాలలు,శాలువాలతోఘనంగాసన్మానించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించిన మండల బిజెపి నాయకులు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 12 తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో ఆదివారం మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు మాట్లాడుతూ.. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలో జరుపుకున్నామని నూతనంగా రెండవసారి తంగళ్ళపల్లి మండల అధ్యక్షునిగా పార్టీ అధిష్టానం నన్ను నియమించడం జరిగిందని పార్టీ నాపై నమ్మకం ఉంచి రెండవసారి అధ్యక్ష పదవి ఇచ్చినందున భారతీయ జనతా పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోమెజార్టీ స్థాయి సర్పంచులు,ఎంపీటీసీలు జడ్పిటిసి స్థానాల గెలుపు కోసం నిరంతరం కష్టపడి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మండలంలో బిజెపి కార్యకర్తలను నాయకులను ఏకతాటిపై తీసుకువచ్చి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ అవకాశం కల్పించిన ఎన్నికల రిటర్నరింగ్ అధికారి తంగళ్ళపల్లి మండల ఇన్చార్జ్ గూడూరు భాస్కర్ కి మరియు కరీంనగర్ జిల్లా ఎన్నికల రిటర్నరింగ్ అధికారి సుభాష్ కి కేంద్ర హెూం సహాయక మంత్రి బండి సంజయ్ అన్నకు జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రెండోసారి ఎన్నికైన శ్రీధర్ రావుకి పార్టీ కార్యాలయంలో ఆయనను శాలువాలతో తో సన్మానం చేయడంజరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇటుకల రాజు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సిరివెరి ప్రశాంత్ మహిళా మండల అధ్యక్షురాలు కోడం బవిత సోషల్ మీడియా కన్నే అరుణ్ భారతీయ జనతా పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు





# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ( నేషనల్ యూత్ డే ) చదరంగం పోటీలు...

మందమర్రి టౌన్ జనవరి 12 (తెలంగాణ పత్రిక) స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ( నేషనల్ యూత్ డే ) ఆదివారం రోజున స్థానిక శ్రీ పంచముఖి దేవాలయం పాల చెట్టు మందమర్రి నందు, "టీమ్ పంచముఖి వెల్ఫేర్ సొసైటీ " వారి ఆధ్వర్యంలో ,10,000/- రూపాయల నగదు పారితోషిక%శీ%తో, ఉమ్మడి కరీంనగర్ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల స్థాయి చదరంగం పోటీలు మందమర్రి జనరల్ మేనేజర్ దేవేందర్ , మందమర్రి సి ఐ శశిధర్ రెడ్డి మరియు రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్ , మరియు మందమర్రి ఎస్ వి టెంపుల్ ప్రధాన అర్చకులు అనంతచారి ,స్వామి వివేకానంద ప్రతిమ కు పూల అలంకరణ చేసి జ్యోతి ప్రజ్వాలన అనంతరం ఈ పోటీలను ప్రారంభం చేశారు .జి ఎం మాట్లాడుతూ చదరంగం ఒక మంచి క్రీడా, ఈ ఆటను కనుక అలావాట్ చేసుకుంటే భవిష్యత్తులో కూడా మంచి నడవడిక కు ఉపయోగ పడుతుంది. అలాగే పిల్లలు గెలుపు ఓటముల సహజం, వారి ఆలోచన విధానం లో మార్పు రావడానికి దోహద పడుతుంది అని కొనియాడారు. అలాగే సి ఐ శశిధర్ రెడ్డి మరియు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్ మాట్లాడుతూ పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఇలాంటి క్రీడలు పెట్టడం మూల%వా%గా జీవితంలో సక్సెస్ కావడానికి ఇలాంటి ఆటలు పిల్లలకు చాలా అవసరం. అందుకే తల్లి తండ్రులు కూడా తమ పిల్లల ను ఆటల వైపు వారిని ఆడే విదంగా చూసుకో వాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమం లో మందమర్రి పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావ్," టీం పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కృష్ణ చైతన్య ఆచార్య, కమిటీ సభ్యులు డి శంకర్ రావ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చేస్ చైర్మన్ ఈగ కనకయ్య, ఏ ఆర్ బి ఐ టీ ఈ ఆర్ ఏ కల్పనా ఆర్గనైజర్స్ ఏం రవీందర్, శివ కృష్ణ, సమ్మయ్య, వామన్ సర్. ఎం శృతి,తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయ%శీ% " టీమ్ పంచముఖి వెల్ఫేర్ సొసైటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది



# రోడ్డు భద్రత మాసోత్సవాలలో సంక్రాంతి పండగ ఉప్పల్ ఆర్టీవో ఆఫీస్ లో ముగ్గుల పోటీలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సంక్రాంతి సందర్భంగా ఆదివారం ఉప్పల్ ఆర్టీవో ఆఫీస్ ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ట్రాఫిక్ పై అవగాహన కల్పించాలని నిర్వహించిన ఈ పోటీలలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిటిఓ ఎం. రఘునందన్ గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జీ. లక్ష్మీ మాధవి, ఎంవిఐలు ఉమా, శ్రీనివాస్, కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానందుని జయంతివేడుకలు

రేగోడు. :తెలంగాణ పత్రిక :జనవరి 12 :: మండల కేంద్రమైన రేగోడు లోని ఉన్నంత పాఠశాల ఆవరణ ముందు ఆదివారం మండలంలోని వివిధ పార్టీ నాయకులు తో పాటు యువత స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వివేకా నందుని జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబరావ్, పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్ ,రేగోడు ఎంపిటిసి గొల్ల నరసింహులు, రేగోడు ఎస్సై పోచయ్య, పి ఎ సి ఎస్ చైర్మన్ రాజు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, కాంగ్రెస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు గోపాన పల్లి శంకరప్ప, డీలర్ ప్రభాకర్, మండల యువత పాల్గొన్నారు.

# ఉప్పల్ బాగాయత్‌లో సంక్రాంతి సంబరాలు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ 8 ఎకరాల పార్కు ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటినాయి. ఈ సంక్రాంతి సంబరాల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి , ఐ ఫోకస్ ముఖ్య సభ్యులు వాసుదేవ శర్మ , ఇంటిలిజెన్స్ డి.ఎస్.పి నరసింహారెడ్డి ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి పాల్గొన్నారు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్యంగా ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల కథలు, పిల్ల, పెద్దల ఆటపాటలు, లాంటి తెలుగువారి సాంప్రదాయ కార్యక్రమాలు ఘనంగా జరిగినాయి. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ఉత్సాహవంతమైన మహిళలలో ఉత్తమ ప్రతిభ



కనబరిచిన విజేతలకు భువనేశ్వరి టౌన్షిప్ (ఆనంద్ స్వామి) విష్ణు మైనింగ్ (శ్రీనివాసరావు) వారి సహకారంతో అతిధుల చేతుల మీదగా ప్రధమ బహుమతి విజయ, ద్వితీయ బహుమతి ప్రశాంతి, తృతీయ బహుమతి పావని, నాల్గవ,ఐదవ బహుమతులు నీరజా, సుచరిత బహుమతులతోపాటు ఆరు సంవత్సరాల చిన్నారి మహిరా ఎంతో ఓపికతో చాలా చక్కగా వేసిన ముగ్గుకు కూడా బహుమతి ఇవ్వడం జరిగింది. పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అద్దం పట్టినట్టుగా ఒక మహిళ వేసిన ముగ్గు ఎంతో ఆకట్టుకుంది. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి మధురా చారిటబుల్ ట్రస్టు తరపున ప్రధమ, ద్వితీయ, తృతీయ, విజేతలకు ధన రూపంలో 10000 రూపాయలు అందజేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహారెడ్డి , సల్ల రాజి రెడ్డి , సల్ల వీరారెడ్డి , గోనె అర్జున్ రెడ్డి , షామీర్పేట్ ధర్మారెడ్డి , మేకల హనుమంత్ రెడ్డి , అసోసియేషన్ సభ్యులు ఒక్కంటి శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చిరంజీవి, సుభాన్ రెడ్డి, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, శ్రీధర్ రెడ్డి, వెంకటయ్య, నరేంద్ర చౌదరి, సునీల్, అంజిరెడ్డి, మధుసూదన్ రావు, సుధాకర్ రెడ్డి, మహేష్,గణేష్, కిషన్ రావు, కోటేశ్వరరావు, అదేవిధంగా ముగ్గుల పోటీల నిర్వాహకురాలు మంజుల, స్వప్న, భగాయత్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించిన మండల బిజెపి నాయకులు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 12 తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో ఆదివారం మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు మాట్లాడుతూ.. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలో జరుపుకున్నామని నూతనంగా రెండవసారి తంగళ్ళపల్లి మండల అధ్యక్షునిగా పార్టీ అధిష్టానం నన్ను నియమించడం జరిగిందని పార్టీ నాపై నమ్మకం ఉంచి రెండవసారి అధ్యక్ష పదవి ఇచ్చినందున భారతీయ జనతా పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోమెజార్టీ స్థాయి సర్పంచులు,ఎంపీటీసీలు జడ్పిటిసి స్థానాల గెలుపు కోసం నిరంతరం కష్టపడి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మండలంలో బిజెపి కార్యకర్తలను నాయకులను ఏకతాటిపై తీసుకువచ్చి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన ఎన్నికల రిటర్నరింగ్ అధికారి తంగళ్ళపల్లి మండల ఇన్చార్జ్ గూడూరు భాస్కర్ కి మరియు కరీంనగర్ జిల్లా ఎన్నికల రిటర్నరింగ్ అధికారి సుభాష్ కి కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్ అన్నకు జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రెండోసారి ఎన్నికైన శ్రీధర్ రావుకి పార్టీ కార్యాలయంలో ఆయనను శాలువాలతో తో సన్మానం చేయడంజరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇటుకల రాజు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సిరివెరి ప్రశాంత్ మహిళా మండల అధ్యక్షురాలు కోడం బవిత సోషల్ మీడియా కన్నే అరుణ్ భారతీయ జనతా పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వజ్ర సంకల్పయోధుడు స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు...

కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 12.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్ణయించడం జరిగింది. దీంట్లో పాల్గొన్నవారు సనాతన ధర్మ పరిరక్షణ సమితి హిందూ ఐక్యవేదిక కన్వీనర్ మరియు జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు మాట్లాడుతూ స్వామి వివేకానంద ని ఆదర్శంగా తీసుకొని ప్రతి యువత తన జీవితంలో అతి ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సురేష్, సంపత్, జగదీష్ మరియు జన సైనికులు సాయి కృష్ణ, అనిల్ సురేష్, రంజిత్, శశి,మరియు అధిక సంఖ్యలో సనాతన ధర్మ



పరిరక్షణ హిందూ ఐక్యవేదిక సభ్యులు మరియు జనసేన సైనికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# ఎమ్మెల్యే ఫొటోతో పతంగుల పంపిణి టిఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ అప్పిగూడ స్ట్రీట్ నెంబర్ వన్ టిఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం శివుడ స్వీట్ నెంబర్ వన్ చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని యువకులు, బాలల కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫోటోతో ప్రత్యేకంగా పతంగులను తయారు చేయించారు. వీటిని ఆదివారం ఉదయము హబ్సిగూడలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కాలనీవాసులు బాలలు, బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## పరమేశ్వర్ రెడ్డిని కలిసిన పద్మశాలి సంఘం నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)పద్మశాలి కుటుంబాలకు ప్రత్యేక స్మశాన వాటిక కోసం ప్రభుత్వ స్థలం కేటాయింపు కొరకుఉప్పల్ చిల్కనగర్ లో పద్మశాలిలు1200 కుటుంబాలు నివసిస్తున్నారువారికి ప్రత్యేక స్మశాన వాటిక కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించామని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల్ల పరమేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పాశికంటి నాగరాజు, సామల కృష్ణ,,యెన్నం రాజేందర్, సామల నాగరాజు,కదవేరు మహేందర్,ఏడేల్లి నరేష్, గుళ్లపల్లి నాగరాజు,దాసు సురేష్,లోకనదం,చంద్రం, సకినల ప్రసాద్,బెజగం శ్రీనివాస్, రేణుకా, మల్లేష్, ప్రభాకర్ పద్మశాలి సంఘం నాయకులు



పాల్గొన్నారు.

# నంది పురస్కారం అందుకున్న వరంగంటి రాఘవేంద్రాచార్యులు...

కేసముద్రం ప్రతినిధి, జనవరి 12( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండలంలోని అర్పణ పల్లి గ్రామానికి చెందిన జ్యోతిష్య పురోహితులు వర%శీ%గంటి రాఘవేంద్ర చార్యులు హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో శనివారం జరిగిన తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 తెలుగు వెలుగు నంది పురస్కార మహోత్సవంలో నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించినందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ తెలుగు వెలుగు వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్ ,విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ, కవి గుర్రం జాషువా వారసురాలు అమృత పూడి రేవతి సాహితీ వేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**- యుఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రావణ్**

కేసముద్రం ప్రతినిధి, జనవరి 12( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండలం న్యూస్:-యుఎస్ఎఫ్ఐ కేసముద్రం మండల వ్యాపితంగా సర్వే నిర్వహించడం జరిగిందని యు ఎస్ ఎఫ్ ఐ కేసముద్రం మండల కార్యదర్శి శ్రావణ్ మాట్లాడుతూ అన్నారు కేసముద్రం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సంక్రాంతి సెలవుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు సెలవు ప్రకటించిన సందర్భంగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా విద్యార్థులకు సెలవులు ప్రకటించకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారి పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని శ్రావణ్ మాట్లాడుతూ అన్నారు లేనియెడల యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల ఎదుట ధర్నా




నిర్వహిస్తామని శ్రావణ్ డిమాండ్ చేశారు ఆ పాఠశాలను రద్దు చేసేవరకు ఉద్యమాన్ని విరమించమని నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు సందీపు సుధీర్ మోహను లాలు బానోతు సందీప్ గుగ్గిళ్ళ ప్రవీణు ప్రణయ్ కార్తీక్ సుధీర్ సన్నీ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థామస్ చర్చిలో ఆత్మీయ సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)హబ్సిగూడ లోని సెయింట్ థామస్ ఎస్పీజీ చర్చిలో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ జాన్ జితేందర్ ప్రసాద్ వినోద్,దానం,దేవ్,ప్రేమ్, చార్లెస్ విజయ్ కుమార్ ,బొపన్న సుధాకర్ రెడ్డి విజయ్ కుమార్ ,పేట మురళి ముదిరాజ్ ,ధర్మేందర్ నాయక్ ,మార్తా ఉపేందర్ రెడ్డి ,రాజన్న ,వాసు నాయక్ పాల్గొన్నారు,




# వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలిపిన చిలకనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోనే శ్రీకాంత్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)భరతమాత ముద్దుబిడ్డ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన చైతన్య మూర్తి యువతకు స్ఫూర్తి మహనీయుడు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు, స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించుకుని చిల్కానగర్ చౌరస్తాలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. మిమ్ములను బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించండి, బలహీనపరిచే ప్రతి ఆలోచననూ తిరస్కరించండి. ప్రతి రోజు ఒక్కసారైనా మీతో మీరు మాట్లాడుకోండి. లేకపోతే రోజూ ఒక అద్భుతమైన వ్యక్తితో మాట్లాడే అవకాశాన్ని మీరు కోల్పోతారు. నీ వెనుకాల ఏముంది, ముందేముంది అనేది నీకు అనవసరం. నీలో ఏముంది అనేది ముఖ్యం. ఏ పరిస్థితులలో ఉన్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరగాల్సిన పనులు అవే జరుగుతాయి. అంటూ మనలో నోతనుత్తేజాన్ని నింపి నిత్యం నడిపించే ఆ



మహనీయుడి జయంతి సందర్భంగా, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు చిలుక నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ అన్నారు,

# ఉప్పల్ చాకలి బస్తీలో వివేకానంద ని జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- పిల్లి నాగరాజు బి ఆర్ ఎస్ నాయకులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్. జనవరి 12 ( తెలంగాణ పత్రిక)ఆదివారం ఉదయం వివేకానంద జయంతి సందర్భంగా చాకలి బస్తీ లో గల వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన వివేకానంద జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని యువతకు ఆదర్శంగా ఉన్న వివేకానందుని సూక్తులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు, అభిమానులు,బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



# హెచ్ బి కాలనీ ఫేస్-1 ప్రధాన కూడలిలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక) స్వామి వివేకానంద గారి 163వ జయంతి ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో హెచ్ బి కాలనీ ఫేస్-1 ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ లేవండి, మేల్కొండి, గమ్యం చేరే వరకూ విశ్రమించకండి అని యువతకు స్ఫూర్తినిచ్చిన



ఆధునిక భారతీయ మునీశ్వరుడు, మరుగున పడిన భారతీయ సంస్కృతి మరియు ధర్మాల యొక్క తేజస్సును ప్రపంచానికి ఘనంగా చాటిచెప్పిన గొప్ప మహనీయులు అని శ్రీ స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ రావు, ఎనుముల మహేష్, రాంప్రదీప్, పి.బ్రహ్మచారి, పసునూరి బ్రహ్మచారి, ఉల్లెం బాలరాజు, గడియారం రామకృష్ణ, కృష్ణమూర్తి, అశోక్, నవీన్ గౌడ్, కుమార్, లింగం, చారి, బాలయ్య గౌడ్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)రామంతపూర్ పద్మశాలి సంఘం క్యాలెండర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్నా నాగేశ్వర్ రావు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక )మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఇంద్రనగర్ కాలనీ ఫేజ్-2 వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీకి సంబందించి ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యేను , కార్పొరేటర్ను , మాజీ కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి ప్రవీణ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, సెక్రటరీ కాలే, రంగారెడ్డి, ఆర్ కె రెడ్డి, కృష్ణమూర్తి, లక్ష్మీ, శోభ గౌడ్, విజయ రెడ్డి, అలీముద్దీన్, శ్రీధర్ రెడ్డి, జగన్, స్వాతి, సతీష్, జనార్ధన్, బాబూరావు, ఆంజనేయులు, వీర్రాజు యాదవ్, ప్రకాష్, విష్ణు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మనోహర్ రెడ్డి, శివకుమార్, సంతోష్ యాదవ్, లక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, గిరీష్, ఆదిశంకర్, రవికుమార్, ప్రసాద్, ఉమామహేశ్వర రావు, పరశురామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకర్గంలో బిజెపి పార్టీలోకి వెల్లువలా వలసలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ నేతృత్వంలో నడుస్తున్న సుపరిపాలన రాష్ట్రంలో కూడా అతి త్వరలో రాబోతోంది అనే నమ్మకంతో భారతీయ జనతా పార్టీలోకి వలసలు వెల్లువలా వస్తున్నాయని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.ఆదివారం బిజెపి జవహర్ నగర్ వెస్ట్ అధ్యక్షులు కమలాకర్ ఆధ్వర్యంలో 26వ డివిజన్ కార్పొరేటర్ బాబు సుమారు 300 మంది కార్యకర్తలు వీటిల సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది... ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ,మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి నాగారం మున్సిపాలిటీ చైర్ పర్సన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ,బిజెపి మున్సిపల్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం లో కేపీఎస్ విద్యార్థులు





కోరుట్ల, (తెలంగాణ పత్రిక )జనవరి 12. వివేకా నంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పద్మశాలి సక్షేమ సంఘం పద్మశాలి యువత ఆధ్వర్యములో పద్మశాలి భవనము యందు వివేకానంద చరిత్ర ,మైథాలజీ మరియు వివిధ అంశాల యందు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అథి తులుగా కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ మరియు మండల విద్యాధికారి గంగుల నరేషం పాల్గొని మాట్లాడుతు వివేకానందుని ఆశయాలను అందరం ఆచరించాలని వారు చెప్పిన విషయాలను ముఖ్యంగా నేటి విద్యార్థులు ఆచరించి విద్యలో ముందు వరుసలో ఉండాలని సూచించారు. అనంతరం క్విజ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కోరుట్ల ఎస్ ఐ శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకొన్నారని పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ,పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్,మరియు పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఉప్పల్ బాగాయత్‌లో సంక్రాంతి సంబరాలు...





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ 8 ఎకరాల పార్కు ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటినాయి. ఈ సంక్రాంతి సంబరాల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి , ఐ ఫోకస్ ముఖ్య సభ్యులు వాసుదేవ శర్మ , ఇంటిలిజెన్స్ డి.ఎస్.పి నరసింహారెడ్డి ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి పాల్గొన్నారు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్యంగా ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల కథలు, పిల్ల, పెద్దల ఆటపాటలు, లాంటి తెలుగువారి సాంప్రదాయ కార్యక్రమాలు ఘనంగా జరిగినాయి. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ఉత్సాహవంతమైన మహిళలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు భువనేశ్వరి టౌన్షిప్ (ఆనంద్ స్వామి) విష్ణు మైనింగ్ (శ్రీనివాసరావు) వారి సహకారంతో అతిధుల చేతుల మీదగా ప్రధమ బహుమతి విజయ, ద్వితీయ బహుమతి ప్రశాంతి, తృతీయ బహుమతి పావని, నాల్గవ,ఐదవ బహుమతులు నీరజా, సుచరిత బహుమతులతోపాటు ఆరు సంవత్సరాల చిన్నారి మహిరా ఎంతో ఓపికతో చాలా చక్కగా వేసిన ముగ్గుకు కూడా బహుమతి ఇవ్వడం జరిగింది. పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అద్దం పట్టినట్టుగా ఒక మహిళ వేసిన ముగ్గు ఎంతో ఆకట్టుకుంది. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి మధురా చారిటబుల్ ట్రస్టు తరపున ప్రథమ, ద్వితీయ, తృతీయ, విజేతలకు ధన రూపంలో 10000 రూపాయలు అందజేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహారెడ్డి , సల్ల రాజి రెడ్డి , సల్ల వీరారెడ్డి , గోనె అర్జున్ రెడ్డి , షామీర్పేట్ ధర్మారెడ్డి , మేకల హనుమంత్ రెడ్డి , అసోసియేషన్ సభ్యులు ఒక్కంటి శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చిరంజీవి, సుభాన్ రెడ్డి, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, శ్రీధర్ రెడ్డి, వెంకటయ్య, నరేంద్ర చౌదరి, సునీల్, అంజిరెడ్డి, మధుసూదన్ రావు, సుధాకర్ రెడ్డి, మహేష్,గణేష్, కిషన్ రావు, కోటేశ్వరరావు, అదేవిధంగా ముగ్గుల పోటీల నిర్వాహకురాలు మంజుల, స్వప్న, భగాయత్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సభ్య సమాజం తలదించుకునే ఘటన మెదక్ జిల్లా లో చోటు చేసుకుంది..

## - డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా
## - మద్యం మత్తులో ముగ్గురు యువకులు ఒక మతిస్థిమితం లేని మహిళపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు
## - రామయంపేట్ సిఐ వెంకట్ రాజా గౌడ్ వెల్లడి





మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 12 తెలంగాణ పత్రికసభ్య సమాజం తలదించుకునే ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ జాతీయ రహదారి పక్కన అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఒక మతిస్థిమితం లేని మహిళపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈనెల ఎనిమిదో తేదీన ఉదయం తెల్లవారుజామున రోడ్డు పక్కన అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశ్రయం పొందుతున్న ఒక మతిస్థిమితం లేని మహిళపై ముగ్గురు అగంతకులు అత్యాచారానికి ఒడిగట్టారు ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందిమద్యం మత్తులో ఉన్న యువకులకు రోడ్డుపై వెళ్తున్న మహిళ కనిపించగా ఆమెను తీసుకెళ్లి సాక్షాత్తు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వెనకాల ఒకరి వెనుక ఒకరు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ విషయం సీసీ కెమెరాలు రికార్డ్ అయినప్పటికీ నిందితులు ఎవరు దాన్ని గమనించలేదు. గ్రామంలో 10వ తేదీన స్వామి కి చెందిన ఒక్క బర్రె తప్పిపోగా బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ క్రమంలో పోలీసులు సీసీ కెమెరా తనిఖీ చేస్తున్న క్రమంలో ఈ అత్యాచారం ఘటన వెలుగులోకి వచ్చింది. కామారెడ్డి జిల్లా బాల్కొండకు చెందిన మతిస్థిమితం లేని సుమారు 30 సంవత్సరాల యువతీ పై అత్యాచారం చేసినట్లు గుర్తించిన పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. బాధితురాలిని మెదక్ భరోసా కేంద్రానికి తరలించారు. దీంతో రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు

# పహిల్వాన్ పురంలో ముగ్గుల పోటీలు...

## - ఏజేఆర్ ఫౌండేషన్ అధినేతసౌజన్యంతో



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 12.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్పురం, గ్రామంలో ఏజేఆర్ , ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి లలిత ఆధ్వర్యంలో. పైల్వాన్ పూర్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ముగ్గుల పోటీలు నిర్వహించినారు.గ్రామంలోని ఆడపడుచులు ముగ్గుల పోటీలలో పాల్గొని బహుమతులు తీసుకున్నారని, ఏజేఆర్ ఎలిమినేటి జంగారెడ్డి,మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని గెలుపొందిన వారికి ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ప్రైజ్,థర్డ్ ప్రైస్, మనీ రూపంగా ఇస్తామని,మిగతా వారికి పార్టిషన్ బహుమతులు అందజేస్తున్నామని, ముగ్గుల పోటీలో పాల్గొన్న ఆడపడుచులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు, ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధినేత కుటుంబ సభ్యులు,ఎలిమినేటి మనోజ్ రెడ్డి,ఎలిమినేటి మణిత్ రెడ్డి,సాయి, ఏ జే ఆర్, టీం సభ్యులు సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాలకుర్తి,జనవరి 12(తెలంగాణ పత్రిక): 2007- 2009 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ పోతన జూనియర్ కళాశాలలో ఆదివారం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా అందరూ కలుసుకున్నారు, ఒకరికొకరు అలింగణం చేసుకుంటూ, కళాశాల ప్రాంగణాన్ని కలియ తిరిగారు, తాము చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, తమకు చదువు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి, శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు, పూర్వ విద్యార్థులు తాము ఎక్కడున్నా తమ కష్టసుఖాలు, సుఖసంతోషాలలో పాలుపంచుకోవాలని, పూర్వ విద్యార్థులలో ఎవరికైనా కష్టాలు వచ్చిన అందరూ భాగస్వాములై పాలుపంచుకోవాలని నిర్ణయించుకున్నారు, తాము చదువుకున్న కళాశాలకు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు అవుతామని కళాశాల యాజమాన్యానికి హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ ఎండి, మోహినుద్దీన్, అధ్యాపకులు మేడి కోదండ రామయ్య లతోపాటు అధ్యాపక బృందానికి ఘనంగా సత్కరించుకున్నారు.

# స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్లోని స్వామి వివేకానంద యువకు సంఘ అధ్యక్షులు ఈరేలి రవీందర్ రెడ్డి మరియు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 162 వ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. దేశ భవిష్యత్తు అయిన యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెడితు దేశ అభివృద్ధిలో యువత ఒక గొప్ప పాత్ర పోషించాలి అని అన్నారు. ఏ రోజైతే యువత పూర్తి క్రియాశీలకంగా దేశ అభివృద్ధికి పాటుపడుతుందో ఆ రోజే మనము స్వామి వివేకానంద కి నిజమైన నివాళులు అర్పించినట్టు అని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు యువక్ సంఘ నాయకులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నాచారంలో వివేకానంద జయంతి వేడుకలు

## - పోతగాని గోపాల్ గౌడ్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 12 (తెలంగాణ పత్రిక)స్వామి వివేకానంద 162 వ జయంతి పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాచారం డివిజన్లో పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి దిశా కమిటీ సభ్యులు నేనావత్ రవి నాయక్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు గారు, కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను అందరించాలి...



మఠంపల్లి, జనవరి12(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి అల్లిపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కబడ్డీ పోటీల%అబ% నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీల్లో విశిష్ట అతిథిగా అల్లిపురం మాజీ ఎంపిటిసి లక్ష్మీభరత్ నాయక్ పరిచయ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. క్రీడాకారులకు మనిషి జీవితంలో క్రీడలు చాలా ప్రాముఖ్యతమని మనకు ఆనందాన్ని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయని క్రీడాకారులతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా క్రీడాకారులకు గ్రామ ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిల్కానగర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జనవరి 12 ( తెలంగాణ పత్రిక)స్వామీ వివేకానంద యువక్ సంఘ్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఇంద్రాల రమేష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతిలి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై కొండల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బేతీ సుభాష్ రెడ్డి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్ డాక్టర్ రావినూతల శశిధర్ నాయిని బుచ్చి రెడ్డి బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి అరటికాయల భాస్కర్ ముదిరాజ్ బిజెపి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, తాడూరి శ్రీనివాస్ బోరంపేట మురళి కోళ్ల రవికుమార్ గౌడ్ స్థానిక అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు కుల సంఘ నాయకులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు వివేకానంద యువక్ సంఘం సభ్యులువ్యవస్థాపకులు కటకం శ్రీకాంత్ ఠాకూర్ ఉమేష్ సింగ్ కటకం సంజయ్ సలహాదారులు ముక్కల రామకృష్ణ ముక్కాలా హరికృష్ణ చిలువేరు సత్యనారాయణ ముష్యం జయచందర్ గనోరే నర్సింగ్ రావు సకినాల ప్రసాద్ దండుగుల స్వామి జంగా వెంకటేష్ జంజీరాల శరత్ కుమార్ ఆలే నరేందర్ అఖిలేష్ నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు,

# ఇరిగేషన్ అధికారుల ముందే కెనాల్ బౌండ్రీలో అక్రమ నిర్మాణాలు...



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 12. కోటగిరి మండల కేంద్రంలో బస్టాండ్ పక్కన ఉన్న నిజాంసాగర్ కెనాల్ బౌండ్రీ కబ్జా చేసి అక్రమ కట్టడాలు చేపడుతున్న విషయంలో గత పదిహేను రోజులుగా మండల కేంద్రంలో గందరగోళ వాతావరణం నెలకొంది.కెనాల్ బౌండ్రీ ఆక్రమణలు సీరియస్ గా తీసుకున్న సీపీఐ నాయకులు ఇరిగేషన్,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయటంతో కదిలొచ్చిన అధికారులు ఇరిగేషన్ డీఈ భూమన్న,కోటగిరి తహసీల్దార్ గంగాధర్ లు ఇటీవల కెనాల్ బౌండ్రీ ఆక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆక్రమణదారులతో మాట్లాడిన ఇరిగేషన్ డీఈ భూమన్న కెనాల్ బౌండ్రీలో నిర్మాణాలు ఆపాలని, కెనాల్ బౌండ్రీ స్థలం ఇరవైపులా 33 ఫీట్లు ఉంటుదని కెనాల్ స్థలంలో నిర్మించిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆక్రమణ దారులను ఆదేశించారు. కట్టడాలు ఆపకుంటే క్రిమినల్ కేసులు చేసి చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శని,ఆదివారాలు,తర్వాత మూడు రోజులు వరుసగా సంక్రాంతి సెలవులు ఉండటంతో ఆక్రమణ దారులు ఇదే అదునుగా భావించి సెలవు దినాల్లో నిర్మాణాలు కొనసాగించారు. కెనాల్ బౌండ్రీలో ఏకంగా రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టినారు. ఆదివారం కెనాల్ బౌండ్రీలో రేకుల షెడ్డు వేస్తున్న విషయం ఇరిగేషన్ అధికారుల దృష్టికి సీపీఐ నాయకులు,రైతులు తీసుకెళ్లడంతో ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ సర్దార్ సహా కొంత మంది సిబ్బందిని నిర్మాణాలు జరుగుతన్న చోటుకు పంపి వెంటనే నిర్మాణాలు ఆపాలని ఆదేశించారు. కోటగిరి ఎస్బీఐ బ్యాంకు ముందు ముందు ఇదే కెనాల్ ను కొందరు పూర్తిగా మూసివేసి చాలారోజులైనా దాని గురించి మీరు పట్టించుకోవటంలేదని అక్కడ కెనాల్ పూడిక తీసి కబ్జా తొలగిస్తే మేం నిర్మాణాలు ఆపేస్తామని ఆక్రమణదారులు ఇరిగేషన్ అధికరులతో వాదించారు.దీంతో అధికారులు చేసేదేమీ లేక తమ ఉన్నతాధికారులకు ఫోన్లో విషయం తెలిపి అక్కడి నుండి వెళ్లిపోయారు?

# స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

**- స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించి నా**

**- గాలి పెల్లి రాజశేఖర్ వృక్షశాస్త్ర అధ్యాపకులు**



కరీంనగర్(తెలంగాణ పత్రిక, జనవరి, 12)కరీంనగర్ పట్టణంలో గాలిపెల్లి రాజశేఖర్ వృక్షశాస్త్ర అధ్యాపకులు ఈ రోజు స్వామి చిత్ర పటానికి పూల మాల వేసి మాట్లాడుతూ.. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని. యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే "డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అని "వివేకానంద. అన్నాడు ఆయన ఎప్పుడు కూడా "గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని" దేనికి భయపడవద్దని స్వామీ వివేకనంద అన్నారని వారు గుర్తు చేశారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను "నేషనల్ యూత్ డే" గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళీ ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రానమై ఉన్న భారతజాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచి ఉంటారు. అని చెప్పారు

# ముస్తఫానగర్‌లో ఘనంగా ఉర్సు ఉత్సవాలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 12 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలోని హజరత్ మీరా శేఖాద్రి దర్గా ఉర్స్ ఉత్సవాలు పూజారి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా జరిగాయి స్థానికులతో పాటు వివిధ జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆర్యవైశ్యులకు అండగా ఐవిఎఫ్...

**-జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ గుప్త**



పాలకుర్తి,జనవరి 12(తెలంగాణ పత్రిక):అంతర్జాతీయ ఆర్యవైశ్య సంఘం పాలకుర్తి మండల అధ్యక్షుడు బీజ్జాల సోమన్న ఆధ్వర్యంలో జిల్లా రాష్ట్ర నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మాట్లాడుతూ రాబోయే సంవత్సరానికి ప్రణాళిక, సంఘ పటిష్టత గురించి వివరించడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా వారి ఆదేశాలు మేరకు ఈ సమావేశం నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ గుప్తా తెలియజేసినారు. ఈ సంవత్సరంలో పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, మజ్జిగ పంపిణీ, మట్టి వినాయకుల పంపిణీ, ఉత్తమ బతుకమ్మల అవార్డులు, గాంధీ జయంతి కుట్టు మిషన్ల పంపిణీ తదితర కార్యక్రమాలు చేయడంఅభినందనీయ మైనదని జిల్లా నాయకులు అభినందించారు.రాబోయే సంవత్సరానికి గాను కార్యక్రమాల సూచనలు చేయడం జరిగింది.ఆర్యవైశ్య సోదరులకు ఏ కష్టం వచ్చినా మేము అండగా ఉంటామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఐవిఎఫ్ ఇన్చార్జి బీజ్జాల శ్రీనివాస్ జనగామ జిల్లా అధ్యక్షులు బీజ్జల నవీన్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోతో పతంగుల పంపిణి ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 12 (తెలంగాణ పత్రిక)ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆదివారం ఉప్పల్ లోని పరమేశ్వర్ రెడ్డి నివాసం లో పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని యువకులు, బాలల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఫొటోతో ప్రత్యేకంగా పతంగులను ఎన్ ఎస్ యు ఐ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు కిషోర్ తయారు చేయించారు. వీటిని ఆదివారం పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్ వెంకట్ దినేష్ , మల్లికార్జున్ , కాంతారావు ,తరుణ్ ,నరేందర్ ,టిల్లు ,మహేష్ పాల్గొన్నారు

# బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి : స్వామి వివేకానంద జయంతి సందర్భంగాబీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు , కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ ఔన్నత్యాన్ని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అమెరికాలోని చికాగో సర్వమానవాళి సమావేశంలో ప్రపంచానికి చాటి, సింహ గర్జన చేసి, యువత కు స్ఫూర్తిగా నిలిచారని, వారి వారి స్ఫూర్తిని కొనసాగించాలని, వారి అడుగుజాడల్లో బడుగు బలహీన వర్గాలు నడువలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి ప్రెసిడెంట్ కుమ్మరి యాదగిరి, జిల్లా ఇన్చార్జి సూర్య మల్లేష్, చింతల శంకర్, తెలంగాణా బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్, అధ్యాపకుల సంఘం కామారెడ్డి జిల్లా ఇన్చార్జి అంబిర్ శ్రీనివాస్ రావు, అధ్యాపకులు శేఖర్, సంతోష్ పాపారావు బాబురావు, నర్సింలు, రాజు, రవి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, బీసీ సంఘం జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, బీసీ సంఘం కామారెడ్డి నాయకులు నవీన్, పెంటయ్య, మహేందర్, అంబదాస్, శ్రీనివాస్ యాదవ్, బాబా,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి , నివాళులర్పన

**- ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి, కె.ఎల్.ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కృష్ణ కుమార్ రెడ్డి**



పెబ్బేరు ప్రతినిధి జనవరి12 ( తెలంగాణ పత్రిక) పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో బిజెపి క్యాంపు క్రీడా మైదానంలో ఆదివారం రోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ,స్వామి వివేకానంద ఆశయాలు వ్యక్తిత్వపు విలువలు దేశ ప్రగతికి చేసిన వారి సేవలను కొనియాడారు.విద్యార్థులు, కష్టపడే వారికే విజయం దక్కుతుందన్నారు. యువకులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. చెడు ప్రవర్తనలకు, అలవాట్లకు యువత దూరంగా ఉండలని సూచించారు.హిందూ జాగృతి సంఘం సభ్యులు మాట్లాడుతూ...విద్యార్థులకు స్నేహపూర్వకమైన వాతావరణంలో క్రీడలు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కృష్ణ కుమార్ రెడ్డి,ఎండీ. అప్సర్,దుర్గాప్రసాద్,వేణు,తోకల మహేష్,పాతపల్లి చంద్రశేఖర్,శివ,తిరుపతి,రామకృష్ణ,ఆనంద్,రాఘవేంద్ర, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి ఫ్రెండ్స్ క్లబ్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 12 తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ లో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడమల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు ఏడమల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆలోచనలతో తను కోరుకున్న కలల భారతాన్ని, కర్మయోగం దిశగా ధర్మం వైపు నడిచే విధంగా యువతకు స్ఫూర్తి నింపి భారత దేశ చరిత్రను ఔన్నత్యాన్ని ప్రపంచ వేదికలపై చెప్పిన గొప్ప మహనీయుడని ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు వెళుతూ దేశాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సామల గణేష్ ముక్క వాసు రంగు అంజయ్య ఏరా శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వైద్య శివప్రసాద్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నర్సింగం గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి క్లబ్బు సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధికి ఎల్ఓసి అందజేత...



పాలకుర్తి,జనవరి12(తెలంగాణ పత్రిక): కిడ్నీ, లివర్, డెంగ్యూ వ్యాధి సమస్యతో నిమ్స్ హాస్పిటల్లో గత 22 రోజుల నుండి వెంటిలేటర్ పై నిమ్స్ హాస్పిటల్ ఏఎంసి ఐసీయు లో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ పులి ఆంజనేయులు గౌడ్ తండ్రి సత్తయ్య వయసు 45 వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ ఓ సి సాంక్షన్ అమౌంట్ 500000/-( ఐదు లక్షల రూపాయలు) హాస్పిటల్ కి ఇస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆంజనేయులు కుమారుడు శ్రీకాంత్ గౌడ్ కి ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు బంజారా హిల్స్ క్యాంప్ ఆఫీస్ లో ఎల్ఓసి సాంక్షన్ పత్రం అందజేసినారు వారి వెంట పులి గణేష్ గౌడ్, ఆదర్శ్, హనుమయ్య ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# రేవంత్‌రెడ్డిపై కవిత సంచలన వ్యాఖ్యలు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 12 సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి తనలో ఆర్‌ఎస్‌ఎస్ మూలాలు ఉన్నట్లుగానే రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనలో మైనారిటీలు సంతృప్తిగా లేరని ఆమె పేర్కొన్నారు. సారంగపూర్ సమీపంలో జరుగుతున్న తబ్లిగి జమాతే కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల హామీల్లో భాగంగా చేవెళ్లలో ప్రకటించిన మైనారిటీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు మైనారిటీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.3వేల కోట్లకు గాను కేవలం రూ.700 కోట్లే ఖర్చు చేశారని పేర్కొన్నారు. దీనిని బట్టి రేవంత్‌రెడ్డి మైనారిటీలపై ఎంతశ్రద్ధ ఉందో తెలుస్తోందన్నారు. కేసీఆర్ హయాంలో మత ఘర్షణలు లేవని, రేవంత్‌రెడ్డి పాలనలో లెక్కలేనన్ని ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే మైనారిటీలకు ఇచ్చిన



హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి ఆయేషా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్లా విజృంభించిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా

కొడిమ్యాల జనవరి 12. (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణంలోని నాలుగు షాపుల్లోనూ, కొడిమ్యాల పుడూరులోనూ అంతర్రాష్ట్ర షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా దొంగతనాలకు పాల్పడింది.అదే ముఠా కరీంనగర్ కమిషనరేట్ లోని గంగాధర మండలంలో కూడా దొంగతనాలు చేసింది.జగిత్యాల పట్టణంలో నాలుగు షెటర్లలో లిఫ్ట్ చేసి దొంగతనం చేసారు.కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామంలోని నంది వెంకటేష్ యొక్క కిరాణం షాపులో రాత్రి అందాజా రెండు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు షెటర్ లిఫ్ట్ చేసి కౌంటర్లో ఉన్న 3000 రూపాయలను దొంగలించినారు ఇట్టి విషయంపై కొడిమ్యల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది.ప్రజలందరూ ఈ పండుగ సమయంలో ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లినచో వారి వెంటనే విలువైన వస్తువులు తీసుకొని వెళ్లాలి. ఎవరైనా



అనుమానుతులు కనిపించడం వెంటనే 100.కి కాల్ చేయాలని కొడిమ్యాల ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

# కోడిమ్యాల గ్రామపంచాయతీ ముందు ముగ్గుల పోటీలు

కొడిమ్యాల జనవరి 12(తెలంగాణ పత్రిక).కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కొడిమ్యాల మండల ఎస్ ఐ సందీప్ కుమార్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో విజేతలుగా ఎస్సై సందీప్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం మొదటి బహుమతి స్వాతి కి 5,000/- రూపాయలు, రెండవ బహుమతి మంద సౌందర్య 3,000/- రూపాయలు గెలుపొందరు.ముగ్గుల పోటిల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సందీప్ కుమార్, నిర్వహకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, బారాస అధ్యక్షులు పులి వెంకటేష్, నాయకులు ముమ్మాడి స్వామి,



కొండూరి రాజేష్, పాశం కిషన్ రెడ్డి, కంచర్ల రవి, సాయి, నాగార్జున, మంద శ్రీను, జలంధర్,లక్ష్మాణచారి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి"విజ్ఞాన్"లో గెట్ టుగెదర్..

(తెలంగాణ పత్రిక): ఇనుగుర్తి జనవరి 12: మండలంలోని విజ్ఞాన్ హైస్కూల్లో 2009-10 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా గెట్ టుగెదర్ జరుపుకున్నారు.గురువులను సన్మానించారు.నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తొలత తమకు బోధించి స్వర్గస్తులైన ఉపాధ్యాయులు బైరు సోమనాథ్,నోముల నాగేశ్వరరావు,మాసిరెడ్డి సూరయ్య,వేనగండ్ల మురళీమోహన్, సట్ల సురేష్ లకు నివాళులర్పించారు.విజ్ఞాన్ హై స్కూల్ వ్యవస్థాపకులు కన్న చిన్న సాంబయ్య నాటి పరిస్థితులను విద్యార్థులతో పంచుకున్నారు. స్కూల్ ప్రస్తుత చైర్మన్-కరస్పాండెంట్ గంజి వీరేందర్ రెడ్డి పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సహకార అందించాలని అభిలాషించారు.కార్యక్రమంలో లు టీచర్స్ శ్రీనివాస్, పప్పుల



వెంకన్న,భాస్కరాచారి,రవీందర్,చంద్రమోహన్, నరేష్,రవి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహొత్సవంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్.కాటా శ్రీనివాస్ గౌడ్

**- జాతర మహొత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం**

**- ఎల్లమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలి. నీలం మధు ముదిరాజ్**

**- ఫలహారం బండి ఊరేగింపు ప్రారంభం**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 12జాతర మహొత్సవాలకు గ్రామాల్లో బంధుమిత్రులతో ఆహ్లదకర వాతావరణం షూట్ చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్చెరు మండలం భాను గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ గారితో కలిసి పాల్గొన్న నీలం మధు ముదిరాజ్. ఈ సందర్భంగా నిర్వాహకులు ఇద్దరు నాయకులతో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అందూర్ సతీష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు వద్ద తిరువూరు నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా నీలం మధు కాటా శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ అమ్మవారు అందరిని



సుఖసంతోషాలతో చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఈ జాతర మహొత్సవాలు వైభవంగా నిర్వహించడం మంచి విషయం అని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు నిర్వాహకులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్. శ్రీశైలం. పాటి గోపాల్ యాదవ్. శివానందం. గోరేమియా. వి నారాయణరెడ్డి. ముత్తంగి అశోక్. బంటు రాములు. నరేందర్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి. కృష్ణ గౌడ్. ప్రభు గౌడ్. జితేందర్ గౌడ్. సుధాకర్ గౌడ్. మధు. శివ. మహేష్. జాతర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు

కరీంనగర్ తెలంగాణ పత్రిక జనవరి 12: కరీంనగర్ కేంద్రంలో శివ టాకీస్ చౌరస్తాలో గల వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు యువసేన జెల్లోజి శ్రీనివాస్ పటేల్ 29వ డివిజన్ అధ్యక్షులు, పురస్కార్ అవార్డు కమిటీ చైర్మన్ చల్ల హరిశంకర్ మాట్లాడుతూసనాతన భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త, నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందుని జయంతి అని చెప్పారు



# భారత రాజ్యాంగంపై కుట్రపూరిత దాడి..

**- సూర్యాపేట పౌర ప్రజాస్వామ్య వేదిక**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 12(తెలంగాణ పత్రిక ): భారత రాజ్యాంగం పై కుట్రపూరితంగా కేంద్రంలోని బిజెపి ఆర్ఎస్ఎస్ వ్యక్తులు కుట్రపూరితంగా దాడి చేస్తున్నారని సూర్యాపేట పౌర ప్రజాస్వామ్య వేదిక ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు ఈనెల 19న సూర్యాపేట తిరుమల గ్రా%శీ%డ్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగే 75 ఏళ్ల భారత రాజ్యాంగం -గమ్యం గమనం అనే అంశంపై జరిగే సెమినార్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు సూర్యాపేట పట్టణం ఖమ్మం క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్ట్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి గొప్పదైన సామాజిక, ప్రజాస్వామ్య న్యాయ సూత్రంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన ఈ రాజ్యాంగం భారత ప్రజల యొక్క అదృష్టంగా భావించాల్సిన తరుణంలో కొంతమంది అంబేద్కర్ నీ, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ ప్రతి సందర్భంలో రాజ్యాంగ మారుస్తామంటూ మాట్లాడుతున్నారని ఈ చర్యలను భారత ప్రజలు ముక్తకంఠంతో ఎదుర్కొంటారని వారు తెలిపారు. జనవరి 19న జరిగే సెమినార్లో రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిజస్టిస్ సుదర్శన్ రెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, సెంటర్



ఫర్ దళిత్ స్టడీస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య,సీనియర్ జర్నలిస్ట్ కే రామచంద్రమూర్తి, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, తదితరులు ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర ప్రజాస్వామిక వేదిక ప్రతినిధులు తండు నాగరాజుగౌడ్, కిరణ్ ముదిరాజ్, కుంచం చంద్రకాంత్ ,వీరేష్ నాయక్ ప్రకాష్ గౌడ్ ,శంకర్ గౌడ్, సతీష్, మల్సూర్ నాయక్, ఈశ్వర్ సింగ్ ,బొమ్మగాని వినయ్ గౌడ్, గడ్డం యాకోబురెడ్డి, మధుసూదన్ యాదవ్ ,బొజ్జ భరత్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**- గజ్వేల్ లో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ నేతలు**

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ లోక్ సభ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం గజ్వేల్ లోని స్థానిక సమీకృత మార్కెట్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాంచారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులతో కలిసి నర్సారెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రియాంక గాంధీ దేశంలోనే అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలుపొందారని పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో మరో ఇందిరాగాంధీలా దేశ ప్రజలకు కనిపించబోతున్నారని స్పష్టం చేశారు. దేశ ప్రజలు ప్రియాంక గాంధీలో తమ ప్రియతమ నాయకురాలు స్వర్గీయ ఇందిరాగాంధీని చూసుకుంటారని చెప్పారు. ప్రియాంక గాంధీ నిండు నూరేళ్లు చల్లగా జీవించి, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ







కార్యక్రంలో గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# రూ.ఐదు వేల ఆర్థిక సాయం...

నంగునూరు, జనవరి 12 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అల్లూరి మల్లారెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ద్వారా మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. హరీశ్ రావు ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరెడ్ల లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లూరి విజయ్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు బాల్ రెడ్డి, భగవంత రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాధవ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, అనంతారం రఘుపతి, అనిల్ రెడ్డి, మన్నె బాబు, శ్రీనివాస్ రెడ్డి



తదితరులు అల్లూరి మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.తక్షణ సాయంగా ఐదు వేల రూపాయలు అందించారు.

# ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలను జరుపుకోవాలి

**- ఇంట్లోని చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు వహించాలి**

**- మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం**

**- అత్యవసర సమయాల్లో డయల్ 100కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించండి**

**- వేములవాడ పరిధిలోని ప్రజలకు పట్టణ సిఐ వీర ప్రసాద్ సూచన**

**- ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ పండగను జరుపుకోవాలన్నదే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యమంటూ వ్యాఖ్యలు**




వేములవాడ, జనవరి 12 తెలంగాణ దినపత్రికవేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని పట్టణ సి ఐ వీర ప్రసాద్ సూచించారు. ఈ మేరకు ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పండగ నేపథ్యంలో విద్యాసంస్థలకు వరుస సెలవులు ఇచ్చిన నేపథ్యంలో ఇంట్లోని చిన్నారులపై, పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పిల్లలు ఎక్కడికి వెళ్లరాదని, ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, చెరువులు, బావులు, ఇతరత్రా జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్న తరుణంలో అటువైపు ఎవరు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అట్లాగే తల్లిదండ్రులు మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వవద్దని, ఎవరైనా అలా చేస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యాజమానులపై సైతం చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగానే కదా అని ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పండగ ముగిసే వరకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. పండగ పూట వేరే గ్రామాలకు, పట్టణాలకు వెళ్ళే వారు దొంగతనాలను నివారించడంలో భాగంగా ఇంటికి పకడ్బందీగా తాళాలు వేసి వెళ్ళాలని, వీలైతే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని లేదంటే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకొని ప్రజలందరూ బాగుండాలన్నదే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యమంటూ వేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అందరికి ఎంతో అవసరం



### - 13న గజ్వేల్ లో డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్
### - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో ఈనెల 13వ తేదీన కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ముఖ్యంగా పండగ పర్వదినాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తుందని, సమాజాన్ని జాగృతం చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వివిధ రకాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా సంక్రాంతి పండగ సందర్భంగా యువత, చిన్నారుల్లో ఉత్సాహం నింపే క్రమంలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు చొరవ తీసుకోవాలని సర్దార్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు, జంగం రమేష్ గౌడ్, ఒడియం శ్రీనివాస్ రెడ్డి, అస్గర్ దప్పు గణేష్, కొడకండ్ల బాలు, అరుణ్, అందిపూర్ పాలు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



నంగునూరు, జనవరి 12 (తెలంగాణ పత్రిక): వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, రజనీకర్ రెడ్డి, అమిరిశెట్టి ప్రవీణ్ కుమార్, పరకాల తిరుపతి రెడ్డి, గంధం పరమేశ్వర్ రెడ్డి, నరేష్, పవన్ కుమార్, శివ, శనిగరం నవీన్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో నంగునూరులో స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. వివేకానందుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుని ఆలోచన విధానం యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు.

## గజ్వేల్ పట్టణంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక): యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత, యువతలో అంతర్గతశక్తిని తన ప్రబోధాల ద్వారా మేల్కొలిపిన మహనీయుడు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుకునూరుపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని నడుచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ అధ్యక్షుడు సంతోష్ కుమార్, గోపాల్ రెడ్డి, సంజు గౌడ్, రమేష్, ఆనంద్, వెంకటేష్, నాగరాజు, కర్ణాకర్, రాజు, యువసేన, శివాజీ మహరాజ్ యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 163వ జయంతి...





కోడిమ్యాల జనవరి 12. తెలంగాణ దినపత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలో జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూ యుగపురుషుడు,యువతకు సదా ఆదర్శప్రాయుడు,హిందుధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎలుగెత్తి చాటిన మహనీయుడు యువత.స్వామి వివేకానందను తమ స్ఫూర్తిగా భావిస్తారు. ఆయన బోధనలు నేటికీ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. నేడు వివేకానంద జయంతి.నేడు భారతీయ యువతర వీరుడు స్వామి వివేకానంద జయంతి. ఆధునిక భారత జాతీయవాదానికి పితామహుడిగా స్వామి వివేకానందను పరిగణిస్తారు.భారతదేశ ఔన్నత్యాన్ని ప్రంపంచమంతా చాటి చెప్పిన వివేకానందస్వామి 1863 జనవరి 12న కోల్కతాలో జన్మించారు.ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి ఏడాది జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నారు.స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు.వివేకానందకు తన తల్లిదండ్రులు పెట్టిన పేరు నరేంద్రనాథ్ దత్.అయితే 1893లో, ఖేత్రి రాష్ట్రానికి చెందిన మహారాజా అజిత్ సింగ్ అభ్యర్థన మేరకు,తన పేరును.'వివేకానంద'గా మార్చుకున్నారు.ప్రతి సంవత్సరం జనవరి 12న ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని కూడా జరుపుకుంటారు. 1893లో చికాగోలో జరిగిన సర్వమంత సమ్మేళన సభలో స్వామి వివేకానంద చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయి.ఈ ప్రసంగం పాశ్చాత్య ప్రపంచానికి హిందూ తత్వశాస్త్రాన్ని(నియో-హిందూత్వం) పరిచయం చేసింది.తన పుస్తకాలలో ప్రాపంచిక సుఖాలు-అనుబంధాల నుండి మోక్షాన్ని పొందటానికి నాలుగు మార్గాలను వివరించారు.అవిరాజయోగం,కర్మయోగం,జ్ఞానయోగం,భక్తియోగం. కథను స్వామి వివేకానంద స్వయంగా ప్రస్తావించారు.జీవితంలో ఎలాంటి ఘోరమైన సందర్భాలైనా ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు.మనం భయం,ఇబ్బందులు,అజ్ఞానంతో పోరాడాలి.అప్పుడే జీవితంలో విజయాన్ని సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు భారతీయ జనతా పార్టీ పదాధికారు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణం నడిబొడ్డున ఏటీఎం చోరీ....

### - నిఘా నేత్రాలు నిద్రపోయాయా..?
### - పర్యవేక్షణ కరువైందా..?
### - పట్టణ కేంద్రంలో కాకుండా పక్కదారి పట్టిన పెట్రోలింగ్..?

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పిట్లం నడి బొడ్డున ఉన్న మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఏటీఎం లో దొంగలు చోరీ చేసి 17లక్షల 79 వేల రూపాయలు ఎత్తుకు పోవడం కామారెడ్డి జిల్లాలో సంచలనంగా మారింది. దొంగతనం చేసింది ఇక్కడి వారా..? అంతర్రాష్ట్ర ల నుంచి వచ్చారా అనే కోణంలో పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో ఈ నేరం పై పరిశోధన జరుగుతుంది. కాగా పిట్లం మండల కేంద్రంలో లో సీసీ కెమెరాలు పెట్టినప్పటికీ పిట్లం మండల కేంద్రం మొత్తం సీసీ కెమెరాలు పెట్టి కంట్రోలింగ్ వ్యవస్థను పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేశారు. ముఖ్య కూడళ్లలో జరిగే నేరాలు,ట్రాఫికింగ్ వ్యవస్థ పై అప్పట్లో పోలీస్ లకు నిఘా ఉండడం మూలంగా కొద్దిలో కొద్ది అయిన పోలీస్ లకు నియంత్రణ ఉండేది.రాను, రాను ఈ సీసీ కెమెరాల పనితీరు సరిగా లేకపోవడం,అక్కడ,అక్కడ సీసీ కెమెరాలు పనిచేయక పోవడం,ఈ విషయాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకోకపోవడంతో



నేరాలపై పోలీస్ లకు నియంత్రణ లేకుండా పోయింది.నిత్యం పెట్రోలింగ్ చేయాల్సిన పోలీసులు పెట్రోలింగ్ మరిచిపోయి వారికి ఎక్కడ లాభం ఉంటే అక్కడికే పెట్రోలింగ్ చేస్తున్నారు. కొంత కాలం ఇసుక ట్రాక్టర్ ల కోసం వెళ్లి డబ్బులు వసూలు కొరకు పెట్రోలింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఏది ఏమైనా పెట్రోలింగ్ చేయాల్సిన పోలీసులు పెట్రోలింగ్ చేస్తే మండల కేంద్రం నడి బొడ్డున గల ఏటీఎం లో దొంగతనం జరిగే అవకాశం ఉండేది కాదు అని మండల ప్రజలు అంటున్నారు. పెట్రోలింగ్ పై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఇప్పటికైనా వారిపై నిఘా పెంచాలని కోరుతున్నారు.

# క్రీడా పోటీలు మానసిక ఉల్లాసం స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### -యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు
### -మల్కీజ్ గూడలో ఘనంగా ప్రారంభమైన ఎమ్ పి ఎల్-4 క్రికెట్ టోర్నమెంట్

యాచారం జనవరి 12 (తెలంగాణ పత్రిక):-క్రీడా పోటీలు మానసిక ఉల్లాసం,స్నేహభావాన్ని పెంపొందిస్తాయి అని యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు అన్నారు.ఆదివారం యాచారం మండలం మల్కీజ్ గూడ గ్రామంలో సంక్రాతి పండుగను పురస్కరించుకుని మల్కీజ్ గూడా ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ను ఆ గ్రామ కొంత మంది దాతల సహాయ సాకారాలు,ప్రోత్సాహముతో గ్రామ నిర్వాహకుల సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు యాచారం మండల ఎస్ ఐ ఉయ్యాల మధు ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ పెద్దలు,ఫ్రాంచైసీ డోనర్స్ తో కలిసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారభించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మధు మట్లాడుతు క్రమం తప్పకుండా క్రీడలు ఆడటం వలన వ్యక్తి వయస్సుతో సంబంధం లేకుండా శరీరాన్ని చురుకుగా ఉంచుకోవచ్చు అన్నారు.క్రీడలు ఆడటం వలన శరీరం మరింత అవగాహన కలిగిస్తు మెరుగైన మానసిక,శారీరక సమతుల్యతను సులభతరం చేస్తుందన్నారు.అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్,మాజీ సర్పంచ్ చీర యాదమ్మ శేఖర్,మాజీ ఎంపీటీసీ దేరంగుల్ శారదా శంకర్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు గౌరారం వెంకట్ రెడ్డి,నియోజకవర్గ లీగల్ సెల్ చైర్మన్ ఆర్ వెంకటేష్ యాదవ్,నాయకులు బెల్లి లింగయ్య,కొత్తపల్లి



జంగారెడ్డి,జి ప్రవీణ్ రెడ్డి,బోడ మధు,ఏ జీవన్,డి పాండు,వి అజయ్,జి లింగారెడ్డి,చీర మహేష్,విక్రమ్ వివిధ జట్ల ఆటగాళు ,,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### - గజ్వేల్ బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):విశ్వవేదికపై భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలను చాటిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద స్ఫూర్తితో భారతీయ యువత ముందుకు సాగాలని గజ్వేల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ అశోక్ గౌడ్ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వివేకానంద మహనీయుడికి శతకోటి వందనాలు అర్పించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. యువతీ యువకులు అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు, స్వామి వివేకానంద జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర



నాయకులు ఎల్లు రాంరెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు శివకుమార్, లీగల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ, మండల ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మైస విజయ్, బారు అరవింద్, నాయకులు గణపతి, సుమతి, మమత, వనజ, స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరులో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నంగునూరు, జనవరి 12 (తెలంగాణ పత్రిక):ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఏంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ ప్రియాంక గాంధీ జన్మ దిన వేడుకలను కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, దేశ ప్రజలకు సేవ చేయాలని ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలుపొంది, కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని తీసుకవచ్చారనీ ప్రశంసించారు. బీజేపీ ప్రభుత్వం చేసున్న అన్యాయాలను ప్రశ్నించడంతో ప్రియాంక గాంధీ



ముందుటారని పేర్కొన్నారు. ఇందిరమ్మ పోలికలనే కాకుండా ఆమె ధైర్య సాహసాలను పునికి పుచ్చుకున్నారనీ, ప్రియాంక గాంధీని నేటితరం ఇందిరా గాంధీగా కీర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్ , పోల్ రెడ్డి నగేష్ ,శ్రీధర్, బడే నవీన్ , వివేక్, గోపి, అజయ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువనేత కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



### - ముఖ్యఅతిథులు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు, గజ్వేల్ సిఐ సైదా

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు క్యాసారంలో కాంగ్రెస్ యువనేత కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ సిఐ సైదా, పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరిలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో విజేతలకు వారు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాసారం గ్రామంలో సుమారు 60 మందికి పైగా కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని తిలకించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని, ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన భాస్కర్ కి ధన్యవాదాలు తెలిపారు. ముగ్గుల పోటీలో భాగంగా మొదటి బహుమతి కప్ప అనూష, రెండవ బహుమతి పంజలా కీర్తన, మూడవ బహుమతి పంజలా మమతలకు బహుమతులు అందజేయడం చాలా సంతోశాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునగారి రాజు, మండల అధ్యక్షులు మల్లా రెడ్డి, కప్పర భాను ప్రకాష్ రావు, రాజశేఖర్ రెడ్డి, సమీర్, కృపానందం, ప్రేమ్ కుమార్, సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, కర్ణాకర్, అభిషేక్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ధార అశోక్, కొండల్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కొండల్ గౌడ్, చంద్రశేఖర్, దండు స్వామి, కప్ప మహేష్, చాకలి మహేష్, సుధాకర్ రెడ్డి, కప్ప యాదగిరి, కప్ప శంకర్, ఎరుకల ఆంజనేయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదలైన సంక్రాంతి సంబరాలు...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 12నిజామాబాద్ జిల్లాలో పిల్లలు పెద్దలు అని తేడా లేకుండా సంక్రాంతి సంబరాలు తేలాడుతున్నారు. పతంగి యాజమాన్య షాపుల దగ్గర కిటకిటలాడుతున్న జనసందోహం పేద బిక్కి చిన్న పెద్ద తేడా లేకుండా పండుగ చాలా సంతోషంగా జరుపుకుంటున్నారు. అలాగే కొందరు షాపు యజమానులు చైనా మాంజను బహిష్కరించడం చాలా మంచి నిర్ణయమని షాపు యజమానులు తెలుపుతున్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



కొండపాక, జనవరి 12, (తెలంగాణ పత్రిక): మృతురాలు కుటుంబానికి మాజీ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొండపాక మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జంగంపల్లి లచ్చవ్వ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకొని చిట్టి దేవేందర్ రెడ్డి ఆదివారం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలు కుటుంబానికి మనోధైర్యంగా ఉండాలని, ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా అందించారు.

# వెయ్యి సంవత్సరాల నాటి ఆలయం ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం

**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**



నంగునూరు/ సిద్దిపేట, జనవరి 12 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట ప్రాంతంలో వెయ్యి సంవత్సరాల కిందటి దేవాలయం ఉండడం అదృష్టం అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలోని 1000 సంవత్సరాల కిందటి శ్రీ శంభు దేవాలయ శివరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శంభు దేవాలయ పునర్నిర్మాణ పనులు శృంగేరి జగద్గురువుల ఆశీస్సులతో త్వరలోనే పనులను ప్రారంభించుకొని త్వరిత గతిన నిర్మాణం పూర్తి చేసుకుందామని తెలిపారు. శృంగేరి జగద్గురువుల సూచనలను ఆలయ చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది హరీశ్ రావుకు తెలియ చేశారు. 1000 సంవత్సరాల నాటి దేవాలయం మన ప్రాంతంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, శివరాత్రి మహోత్సవాలలో అందరూ పాల్గొని స్వామి అనుగ్రహాన్ని పొందాలని హరీశ్ రావు కోరారు.

# స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు






గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):లయన్స్ క్లబ్ అఫ్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం, యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ ఫార్మసి డే సందర్భంగా లయన్ ఆదిమూలం నారాయణ (ఫార్మసిస్ట్) ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ గోలి సంతోష్ గుప్తా, జోన్ చైర్మన్ లయన్ నేతి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు లయన్ మల్లేశంగౌడ్, సెక్రెటరీ లయన్ అజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ లయన్ దొంతుల సత్యనారాయణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సత్యనారాయణ, మహతి క్లబ్ అధ్యక్షురాలు సుజాత, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పరిషత్ గజ్వేల్ డివిజన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన శ్రీకాంత్ రావు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణ కేంద్రంలోని సత్యసాయి దేవాలయంలో బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిరు సత్కారాన్ని ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీకాంత్ రావు బ్రహ్మణ పరిషత్ గజ్వేల్ డివిజన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్తు సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ప్రతిపత్తికే చేటు...

రాజ్యాంగ రీత్యా ఢిల్లీ ప్రత్యేక పరిస్థితిని ఆసరా చేసుకుని లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డం పెట్టుకుని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ వేధించారు. పోలీసుల పహారా నుంచి గాలింపుల దాకా, ఆర్థికాంశాలు కీలక నియామకాల దాకా ప్రతిదీ లెఫ్టినెంట్ గవర్నర్ చేస్తుంటే ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి నిస్సహాయంగా చూడవలసిన పరిస్థితి కల్పించారు. దీనిపై ఆప్ ప్రభుత్వం కేసు వేయగా సుప్రీం కోర్టు కూడా రాజ్యాంగ ప్రకారం భద్రత, పర్యావరణం వంటివి తప్ప మిగిలిన విషయాల్లో ఢిల్లీ ప్రభుత్వమే నిర్ణయాత్మకమని తీర్పు చెప్పింది. దాంతో 2023 మార్చిలో రాజ్యాంగాన్ని మార్చి ప్రభుత్వమంటే లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రమేనన్నట్టు సవరించారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని కేజ్రీవాల్‌తో సహా అనేక మందిని అరెస్టు చేసి కేంద్ర పెత్తనమే సాగించారు. దేశానికి ప్రతీకగా భిన్న రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలతో కూడిన ఢిల్లీని వారి తీర్పు ప్రకారం గాక తమ రాజకీయ అవసరాల మేరకు పాలించాలనుకోవడం మోడీ సర్కారు నిరంకుశత్వానికి నిదర్శనం. లిక్కర్ స్కాం అనేది ఆధారంగా తీసుకుని ఆప్ నాయకత్వం కూడా ఒక దశలో మోడీ పట్ల మెతకదనం, కాశ్మీర్ 370 రద్దుకు మద్దతు వంటి పనులు చేసినా వీటన్నిటి తర్వాత కళ్లు తెరవక తప్పలేదు. ఇండియా వేదికలో భాగస్వామి కావడం తత్ఫలితమే గానీ ఢిల్లీ ఎన్నికల్లో మాత్రం ఆప్‌కూ కాంగ్రెస్‌కు లేక మరే భాగస్వాములకూ అవగాహన, సర్దుబాట్లు జరగలేదు. ఈ సమయంలో బిజెపిని ఓడించడం, ఢిల్లీ రాజ్యాంగ ప్రతిపత్తిని కాపాడుకోవడం ప్రధాన లక్ష్యం గనక అందుకు కారణమైన బిజెపిని ఓడించడం కీలకంగా ముందుకొచ్చింది. ఎన్నికల పోరాటం కూడా దానికి తగినట్టే జరగనుంది. మూడు పార్టీల మధ్య పోటీ అంటున్నా వాస్తవంలో బిజెపి, ఆప్‌లకే కీలక సమరం జరుగుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. 2020 ఎన్నికల్లో ఆప్‌కు 53.57 శాతం, బిజెపికి 38.5 శాతం ఓట్లు రాగా కాంగ్రెస్‌కు కేవలం 4.26 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. బిజెపి లోక్‌సభ స్థానాలన్నీ తెచ్చుకున్నా గతంలో వలెనే శాసనసభలో అది నిలుస్తుందా అనేది ప్రశ్నగా వుంది. ఇండియా వేదిక పార్టీల మధ్య తేడాలున్నా బిజెపి ఏకపక్ష దాడి నుంచి ఢిల్లీ రాజ్యాంగ స్థానాన్ని కాపాడుకోవాలన్న దానిపై ఏకాభిప్రాయం వుంది. వామపక్షాలు, సిపిఎం గట్టిగా అదే వైఖరి ప్రకటించాయి.

# స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక):స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని వివేకానంద విగ్రహానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ దేశ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. యువత వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నర్సారెడ్డి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదాకు క్యాసారం కాంగ్రెస్ నేత ఘన స్వాగతం





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 12, (తెలంగాణ పత్రిక:గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు కాసారంలో కాంగ్రెస్ యువనేత కప్ప భాస్కర్ నిర్వహించిన ముగ్గుల పోటీలలో ఆదివారం గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేసి పండగల ఆవశ్యకతపై మాట్లాడి ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా పోలీస్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు వివిధ పండుగలను సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకోవాలని, అన్ని కులాల మతాలవారు సాధక బాధకాలలో పాలుపంచుకొని కుటుంబ సభ్యులుగా మెదులు కోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ ఇన్స్పెక్టర్ సైదాకు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సేవాదల అధ్యక్షులు సయ్యద్ బాబా నిర్వాహకులతో కలిసి గ్రాండ్ వెల్కమ్ చెప్పి వీడుకోలు పలికారు.

# పిజెఆర్ కార్మికుల పక్షాన పోరాడిన గొప్ప నాయకుడు నీలం మధు ముదిరాజ్

- ఆయన కార్మికుల కోసం తీసుకో వచ్చిన సంస్కరణాలు ఎప్పటికీ మరువలేనివి
- కార్మిక నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు విశేష కృషి చేసింది పీజేఆర్
- ఘనంగా స్వర్గీయ పి జనార్దన్ రెడ్డి జయంతి
- ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నీలం మధు ముదిరాజ్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 12కార్మిక సంఘం నాయకుడిగా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన వ్యక్తి పీజేఆర్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పీజేఆర్ జయంతి సందర్భంగా పటాన్చెరువు మండలం చిట్కుల్ గ్రామంలో జిటిఎన్ ఆవరణలోని ఆయన విగ్రహానికి పరిశ్రమ కార్మికులతో కలిసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యునిగా సీఎల్పీ నాయకుడిగా పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని అంతేకాకుండా కార్మికుల తరపున పోరాడే వ్యక్తిగా కార్మికుల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ ప్రజా ప్రతినిధిగా ఎన్నో సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు అలాంటి మహనీయుడిని మార్గదర్శకంగా తీసుకొని ముందుకు సాగాలని ఎంతోమంది వస్తుంటారు కానీ గుర్తుండేవారు. కొంతమందే అలాంటి వ్యక్తుల్లో పీజేఆర్ ఒకరని. ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి టి ఎన్ పరిశ్రమ కార్మిక సంఘం నాయకులు. ప్రజా ప్రతినిధులు. పిజేఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హఠావో.. ఢిల్లీ బచావో.. తీర్పు ఎటు?

దేశ రాజధాని మాత్రమేగాక బిజెపి భవిష్యత్తు అంచనాలపై తీవ్ర ప్రభావం చూపే ఢిల్లీ శాసనసభ ఎన్నికలు రానే వచ్చాయి. ఫిబ్రవరి 5న ఎన్నికలు, 8న ఫలితాల ప్రకటన ఎలా వుంటుందనే దానిపై దేశమంతా ప్రత్యేకాసక్తిగా ఎదురు చూస్తుంది. ఢిల్లీ రాజధాని మాత్రమే గాక వివిధ రాజకీయ శక్తుల మధ్య పోరాటంలో ఒక కీలక పాత్ర వహిస్తుంది. దీర్ఘకాలం పాటు బిజెపి పట్టులో వుండి తర్వాత కాంగ్రెస్ హ్యాట్రిక్‌లు చూసి ఆ పైన శాసనసభ వరకూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కంచుకోటగా కనిపించిన ఢిల్లీ పయనం ఎటు? స్థానికంగానేగాక దేశ రాజకీయాల్లోనే కొత్త మలుపుగా ఏర్పడిన కొద్ది కాలంలోనే అధికార పార్టీగా మారి ఆ పైన పంజాబ్‌కూ విస్తరించిన తొలి ప్రాంతీయ పార్టీగా ఆప్ ఇక్కడ తన పట్టు నిలబెట్టుకుంటుందా? ఒక దశలో జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారమై తర్వాత సిబిఐ, ఇ.డి కేసులలో వరుసగా సవాళ్లనెదుర్కొని పదవిని కూడా వదులుకున్న అరవింద్ కేజ్రీవాల్ ఇతర నాయకుల ప్రభావం ఇప్పుడెలా వుంటుంది? కేంద్ర పాలిత ప్రాంతంగా వుంటూనే రాష్ట్ర హోదా పొందిన ప్రత్యేక రాజ్యాంగ నిబంధనల కింద అటు మోడీ ప్రభుత్వ చెలగాటాలకు కొట్టుమిట్టాడే ఎన్‌సిఆర్‌డి (నేషనల్ క్యాపిటల్ రీజియన్-ఢిల్లీ) ప్రతిపత్తి నిలబడుతుందా? ఈ కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పుల స్ఫూర్తి నిలబడేలా ప్రజల తీర్పు రావడానికి ఏం చేయాలి? ఇవన్నీ ఈ ఎన్నికలలో కీలక ప్రశ్నలుగా వున్నాయి.ఆప్ తొలి అడుగులు...1952లో ఏర్పడిన ఢిల్లీ అసెంబ్లీ అనేక మలుపులు చూసింది. 1956లో దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా నేరుగా రాష్ట్రపతి ఆధ్వర్యంలోకి మార్చారు. మంత్రివర్గాన్ని, శాసనసభను రద్దు చేసి మునిసిపల్ కార్పొరేషన్‌గా చేశారు. పదేళ్ల తర్వాత 1966లో ఢిల్లీకి నిర్ణయాధికారాలు లేని మెట్రోపాలిటన్ కౌన్సిల్‌గా మార్చారు. ఆ కౌన్సిల్‌గా వున్నంత కాలం అప్పటి జనసంఘం, బిజెపి/ఆరెస్సెస్‌ల ఆధిపత్యమే నడుస్తుండేది. వాజ్‌పేయి, రాజేశ్ ఖన్నా, సిఎం స్టీఫెన్ వంటి హేమాహేమీలు పోటీ చేస్తుండేవారు. 1991లో 69వ రాజ్యాంగ సవరణ ద్వారా మళ్లీ అసెంబ్లీని తీసుకురావడమే గాక ఎన్‌సిఆర్‌డిగా ప్రకటించారు. 1993 ఎన్నికల్లో బిజెపి గెలిచాక మదన్‌లాల్ ఖురానా, తర్వాత సాహెబ్ సింగ్ వర్మ బిజెపి ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఖురానా అవినీతి ఆరోపణల్లో దిగిపోయాక వచ్చిన వర్మ కూడా విమర్శలపాలు కావడంతో ఆఖరి అస్త్రంగా సుష్మా స్వరాజ్‌ను కొద్ది వారాల ముఖ్యమంత్రిని చేశారు. కానీ కాంగ్రెస్ సీనియర్ షీలా దీక్షిత్ ముందు స్వరాజ్ తట్టుకోలేకపోయారు.1998 నుంచి 2013 వరకూ షీలా దీక్షిత్ అప్రతిహతంగా పాలించారు. అయితే కాంగ్రెస్ యుపిఎ2 వరుస కుంభకోణాల కేసులలో చిక్కిపోయాక అంతా తలకిందులైంది. సరిగ్గా ఆ అవినీతిపై పోరాటంలో అన్నా హజారేతో కలసి పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరికొందరు విద్యాధిక నేతలతో, మాజీ అధికారులతో కలసి ఆప్ స్థాపించారు. పౌర సమస్యల పరిష్కారం, అవినీతి నిర్మూలన వాగ్దానాలతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లారు. 2013లో 28 స్థానాలతో ఆప్ పెద్ద పార్టీగా వచ్చింది. కాంగ్రెస్ 13 స్థానాలు పొందింది. కాంగ్రెస్ ఆలస్యంగా ఆప్‌కు మద్దతు ప్రకటించినా కేజ్రీవాల్ 49 రోజుల్లోనే రాజీనామా చేశారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించినా 2015లో జరిగిన శాసనసభ ఎన్నికలకు వచ్చేసరికి ఆప్ 70లో 67 సీట్లు గెలుచుకుని విజయ దుందుభి మోగించింది. కాంగ్రెస్‌కు ఒక్క స్థానం రాకపోగా బిజెపి మూడు సీట్లకు పరిమితమైంది. ఆప్ పాలనలో కొన్ని లోపాలు, అస్పష్టతలు వున్నా బిజెపి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రజల మద్దతుతో 2020లో మళ్లీ విజయం సాధించగలిగింది. కాకపోతే ఈ సారి 62 స్థానాలకు పరిమితమవగా బిజెపి బలం పెంచుకుంది. కాంగ్రెస్ ఎంత హడావుడి చేసినా ప్రజల ఆదరణ పొందలేకపోయింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఆధిక్యత సాధించిన బిజెపి మరీ ముఖ్యంగా ప్రధాని మోడీ ఢిల్లీని కైవశం చేసుకోవడానికి అన్ని అస్త్రాలు ప్రయోగించారు. పైగా ఈలోగా 2022లో పంజాబ్‌లోనూ ఆప్ అధికారంలోకి రావడం వారికి మరింత కంటగింపుగా మారింది.